AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
గురువారం 26, జూన్ 2025
సంపుటి : 15
సంచిక : 235
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
#109
9493408587
1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# రేవంత్ రెడ్డికి ప్రశంసలు

- నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి
- సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ

2లో

తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047 గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు.



# 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి
- రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

వివరాలు 2లో..




తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది.

# బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి

సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్



వివరాలు 2లో..

# విద్యావ్యవస్థ పటిష్ఠం

- అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి
- కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన
- అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు.

# బోనాల సందడి

తొలి బోనం గోల్కొండతో షురూ

నెలరోజుల పాటు బోనాల జాతర

వివరాలు 2లో..





# హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

వార్త 2లో

## సమాజం నుంచి డ్రగ్స్‌ను

# దూరం చేయాలి

- తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
- పోలీసులు మరింత కఠినంగా అణచివేయాలి
- యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్



డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు.

వార్త 4లో



# మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

వార్త 6లో

# కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు



వివరాలు 2లో..

# భరోసాపై సంబరాలెందుకు ?

స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసు కుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు.



వివరాలు 2లో..

# బోనాల సందడి

## తొలి బోనం గోల్కొండతో షురూ

## నెలరోజుల పాటు బోనాల జాతర

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నేటి నుంచి ఆషాడం ప్రవేశంతో జంటనగరాల్లో బోనాల సందడి మొదలు కానుంది. ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొనే బోనాల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం బోనాలను అధికారిక పండుగగా ప్రకటించినది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని అలయాల్లో ఉన్న అమ్మవార్లకు భక్తులు బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకోనున్నారు. నెల రోజులపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లను చేసింది. గోల్కొంట కోటలో బోనాలు మొదట ప్రారంభించే సంప్రదాయం వస్తుంది. దీంతో గోల్కొండ బోనాలతో సందడి మొదలు కానుంది. గురువారం మొదలు కానున్న ఈ సందడిలో భాగంగా ఆదివారం గోల్కొండ బోనాలు జరగనున్నాయి. బోనాలు సంప్రదాయం ప్రకారం ప్రసిద్ధి చెందిన గోల్కొండ కోటలోని శ్రీఎల్లమ్మ (జగదాంబిక) ఆలయంలో ప్రారంభం కావడం ఆనవాయితీ. ప్రతీ సంవత్సరం ఆషాడమాసంలో ఆమావాస్య తర్వాత వచ్చే గురువారం, లేదా ఆదివారం బోనాలు ప్రారంభవవుతాయి. అయితే, ఈ నెల బుధవారం అమవాస్య కావడంతో ఆ తర్వాత రోజు గురువారం బోనాల జాతర మొదలుకానుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలను నిర్వహిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు అందజేస్తుంది. బోనాలు ఉత్సవాలకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీజగదాంభిక ట్రస్టు బోర్డు ఏర్పాట్లు మొదలుపెట్టింది. ఇప్పటికే మంత్రి పొన్న ప్రభాకర్ సమీక్ష చేశారు. గురువారం నుంచి జూలై 24వతేదీ వరకు తెలంగాణలో బోనాల జాతర జరుగనుంది. నెలరోజుల పాటు ఇక్కడ తొమ్మిది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ పూజలకు నగరంతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది మంది భక్తులు రానున్నారు. వీరికోసం గోల్కొండ కోటలోని అక్కన్న మాదన్న కార్యాలయాలు, బాడిగార్డ్స్ లైన్స్ ప్రాంతాలు సిద్ధం చేస్తున్నారు. పూజల ప్రారంభోత్సవంలో భాగంగా మొదటి రోజు లంగర్‌హౌజ్ చౌరస్తా నుంచి అమ్మవారి తొట్టెల ఊరేగింపు నిర్వహిస్తారు. చోటాబజార్‌లోని ఆలయం పూజారి ఇంటి నుంచి అమ్మవారి విగ్రహం, ఘట్టం ఊరేగింపు, బంజారాదర్వాజ నుంచి మొదటి బోనం ఊరేగింపు నిర్వహిస్తారు. ఇవన్నీ గోల్కొండ కోటపైకి చేరిన తర్వాత ఆలయం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, బోనం అమ్మవారిక సమర్పిస్తారు. కోటలో బోనాల జాతర జరుగనుండ డడంతో గోల్కొండ కోట పాలన చూస్తున్న కేంద్ర పురావస్తు శాఖ పలు మార్పులు చేయనుంది. బోనాలు జరిగే ఆదివారం, గురువారం రోజుల్లో ఉచిత ప్రవేశం కల్పించారు. కోటలో ప్రతీ రోజు రాష్ట్ర పర్యాటక సంస్థ రెండు లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహిస్తుంది. ఆదివారం, గురువారాలు మొదటి షోను రద్దు చేస్తారు. రెండవ షో 8 గంటల నుంచి యధావిధిగా ఉంటుంది.

# కేసీఆర్ దమ్ముపై మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

## ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మాజీ సీఎం కేసీఆర్ దమ్ము గురించి మాట్లాడే అర్హత సీఎం రేవంత్‌రెడ్డికి లేదని.. ఆయన దమ్మొంటో కాంగ్రెస్ పెద్దలకు తెలుసునని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ల మొత్తం పెంపుపై ఎమ్మెల్సీ కవిత పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. ఆరు గ్యారెంటీల అమలు, మహిళలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసంపై అసెంబ్లీలోనే చర్చిద్దామన్నారు. రేవంత్ రెడ్డి చంద్రబాబును పిలిచి హైదరాబాద్ బిర్యాని పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్‌గా ఇచ్చారు. 2016లో పోలవరం, బనకచర్ల అంశమే లేదు. రేవంత్ రెడ్డికి అబద్దాలు ఆడడం అలవాటైంది. గ్యారెంటీలు అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడం సరికాదు. యస్.. అసెంబ్లీ పెడుదాం ఆరు గ్యారెంటీల అమలు, మహిళలను మోసం చేసినదానిపై చర్చిద్దామన్నారు కవిత. రేవంత్ రెడ్డి హుందాగా వ్యవహరించాలి. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించరు అని కవిత పేర్కొన్నారు. ఇక ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు రాశారు. అబిడ్స్ జీపీవోలో ఎమ్మెల్సీ కవిత, జాగృతి కార్యకర్తలు పోస్ట్ కార్డులను పోస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు పూర్తయినా ఇచ్చిన హామీలు అమలు చేయలేదు. వృద్ధులకు రూ. 2 వేల పెన్షన్‌ను, రూ. 4 వేలు చేస్తామన్న హామీని కాంగ్రెస్ విస్మరించింది. వికలాంగుల పెన్షన్‌ను రూ. 4 వేల నుంచి రూ. 6 వేలకు పెంచకుండా కాంగ్రెస్ మోసం చేసింది. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీ ఏమైంది..? గ్యారెంటీలపై సోనియా గాంధీ సంకతం పెట్టిన గ్యారెంటీ కార్డులను ఇంటింటికి పంచారు. సోనియాగాంధీ ముఖం చూసి ఓట్లేసిన మహిళలను, వృద్ధులను, వికలాంగులు మోసం చేశారు. అందుకే సోనియా గాంధీకి వేలాది పోస్టు కార్డులు పంపించాము. పెన్షన్ల మొత్తాన్ని పెంచాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలివ్వాలని సోనియా గాంధీని కోరామని కవిత పేర్కొన్నారు.

# భరోసాపై సంబరాలెందుకు ?

## ఎంపీ డీకే అరుణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

స్థానిక సంస్థలకు వెళ్లే ధైర్యం కాంగ్రెస్‌కి లేదని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రెండు ఎకరాలు ఉన్నవారికి కూడా రైతు భరోసా ఇంకా రాలేదని.. అలాంటప్పుడు రైతు భరోసా పేరుతో సంబురాలు ఎందుకు చేసుకుంటున్నారో కాంగ్రెస్ నేతలకే తెలియదని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్‌లో బీజేపీ నాయకులందరూ బాధితులేనని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ ప్రభుత్వం ఇంత వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని నిలదీశారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ విచారణ చేయించాలని కోరారు. బుధవారం నల్లగొండలో ఎంపీ డీకే అరుణ పర్యటించారు. బీజేపీ నేతలతో పార్టీ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. జూన్ 25వ తేదీ దేశ చరిత్రలో చీకటి రోజని తెలిపారు ఎంపీ డీకే అరుణ. ఎమర్జెన్సీ పేరుతో కాంగ్రెస్ చేసిన అరాచకాల గురించి ప్రజలందరికీ తెలియాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. ఆనాడు పేదలపై అరాచకాలు చేశారని.. ఈనాడు సామాజిక న్యాయం అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ తన అజెండాను దేశంపై రుద్దేందుకు రాజ్యాంగ సవరణలు చేపట్టిందని చెప్పుకొచ్చారు. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచిన కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగం గురించి మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ప్రపంచ వ్యాప్తంగా లభిస్తోన్న ఖ్యాతిని చూసి రాహుల్ గాంధీ ఓర్వలేక పోతున్నారని ధ్వజమెత్తారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత శక్తి ఏంటో పాకిస్థాన్‌కి చూపించామని తెలిపారు. ప్రధానిని విమర్శించే సీఎం రేవంత్‌రెడ్డి ఎమర్జెన్సీ గురించి ముందుగా మాట్లాడాలని ఎంపీ డీకే అరుణ హితవు పలికారు.

# 90 రోజుల్లో ఎన్నికలు పూర్తి చేయాలి

## స్థానిక సంస్థల ఎన్నికలపై తొలగిన అనిశ్చితి

## రాష్ట్ర ఎన్నికల సంఘానికి తెలంగాణ హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితి తొలగింది. ఈ మేరకు రాష్ట్ర హైకోర్టు కీలక తీర్పును వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా తప్పనిసరిగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిందిగా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ఆదేశించింది. గత కొంత కాలంగా గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్ స్థానాలకు ఎన్నికలు జరగకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు. ఈ అంశంపై ఆరుగురు మాజీ సర్పంచులు హైకోర్టును ఆశ్రయించారు. వారు దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన అనంతరం హైకోర్టు ఈ తీర్పును వెల్లడించింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ తరఫున న్యాయవాదులు రిజర్వేషన్ల పక్రియ పూర్తి చేయడానికి కనీసం మరో 30 రోజుల గడువు అవసరం అని తెలపడంతో హైకోర్టు ఆ అభ్యర్థనని పరిగణనలోకి తీసుకుంది. దీనితో రిజర్వేషన్ల పక్రియ పూర్తయిన తర్వాత, ఎన్నికల నిర్వహణకు మరో 60 రోజులు కావాలన్న రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థనకు కూడా కోర్టు అంగీకారం తెలిపింది. దీనివల్ల కలిపి గరిష్ఠంగా 90 రోజుల లోపుల ఎన్నికల పక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. దీనితో, 2025 సెప్టెంబర్ 30వ తేదీ లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై పడనుంది. స్థానిక పాలన లోపిస్తున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ప్రజాప్రతినిధులు లేని పాలన వల్ల గ్రామీణాభివృద్ధి ఇబ్బందిగా మారుతుందని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలలో నూతన అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, పథకాల అమలు జాప్యం కావడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వారు కోర్టుకు విన్నపించుకున్నారు. ఈ క్రమంలో తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు బుధవారం తీర్పు వెలువరించింది. గ్రామపంచాయతీ ఎన్నికలు 3 నెలల్లో నిర్వహించాలని, 30 రోజుల్లో వార్డుల విభజన పక్రియ పూర్తి చేయాలని ఆదేశిస్తూ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మాధవీదేవి బుధవారం తీర్పు వెలువరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు 2024 జనవరి 30వ తేదీతో ముగిసినా ఎన్నికల నిర్వహణలో జాప్యం ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఎన్నికల సంఘాన్ని హైకోర్టు ప్రశ్నించింది. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడాన్ని సవాలు చేస్తూ పలువురు మాజీ సర్పంచులు దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ టి.మాధవిదేవి తీర్పు ఇచ్చారు. తొలుత పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. గతేడాది జనవరి 31తో సర్పంచుల పదవీ కాలం ముగిసినా.. ఇప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. సర్పంచులను తప్పించి పంచాయతీల బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగించింది. ఇది రాజ్యాంగ, తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధం. ప్రత్యేక అధికారులు ఇతర విధుల్లో ఉండటంతో ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం ద్వారా నిధులు సమకూరు స్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీతో పలువురు సర్పంచులు సొంత నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేయించారు. ప్రస్తుతం ఆ నిధులు అందక ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పథకాల కింద కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడంలేదు. వెంటనే ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలి. లేకుంటే పాత సర్పంచులకే బాధ్యతలు అప్పగి ంచాలి' అని కోరారు. ప్రభుత్వం తరఫున అదనపు అడ్వొకేట్ జనరల్ ఇమ్రాన్‌ఖాన్ వాదనలు వినిపిస్తూ... సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసి ఎన్నికల పక్రియ చేపట్టాల్సి ఉందన్నారు. ఈ పక్రియ పూర్తికావడానికి మరో నెల రోజుల గడువు అవసరమని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ.. ఎన్నికల నిర్వహణపై గతంలో ఒకసారి హామీ ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది జి.విద్యాసాగర్ వాదనలు వినిపిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. ఇది పూర్తికాగానే ఎన్నికల పక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ఆమోదం తెలిపాక.. పక్రియ పూర్తి చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. దీనిపై న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ సకాలంలో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఎన్నికల సంఘం చొరవ తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసినందున... ఆ దిశగా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. న్యాయవాది సమాధానమిస్తూ.. రిజర్వేషన్ల ఖరారుతో పాటు ఎన్నికలకు ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి మూడు నెలల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించారు.


# రేవంత్ రెడ్డికి ప్రశంసలు

## నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి

## సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని



టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷-లబెయిర్ తెలిపారు.

# హైకోర్టు తీర్పు మేరకు స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## ఇంతకాలం ఎన్నికలు దాటవేయడం సరికాదు

## బిజెపి ఎంపి డాక్టర్ లక్ష్మణ్ డిమాండ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ హైకోర్టు తీర్పు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలను రేవంత్ ప్రభుత్వం నిర్వహించాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలను సెప్టెంబర్ 30వ తేదీలోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా రేవంత్ సర్కార్ చోద్యం చూస్తోందని విమర్శించారు. బుధవారం ఢిల్లీ వేదికగా మీడియాతో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. సర్పంచ్‌ల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో సర్పంచ్‌లు అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేశారని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, తప్పించుకోవద్దని అన్నారు. పార్టీల పరంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రేవంత్‌రెడ్డి అనడం బీసీలను మోసం చేయడమేనని విమర్శించారు. కులగణన పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అన్నారు. తూతూమంత్రంగా బీసీ కులగణన చేశారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 2 వేల కోట్ల నిధులు ఆగిపోయాయని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. తెలంగాణ కులగణనలో 90 శాతం ముస్లింలను బీసీల్లో చేర్చి, నిజమైన బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు అమ్మకుండా చూడాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల భూములను వెనక్కి అడుగుతున్న తెలంగాణ ప్రభుత్వం వాటిని అమ్మాలని భావిస్తుందా అని నిలదీశారు.

# బనకచర్ల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్‌కు లేదు

## బహిరంగ చర్చకు ఎక్కడికి రావాలో చెప్పండి

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్



**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని హరీష్‌రావు ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని ఆరోపించారు. బుధవారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్దాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతోనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

# విద్యావ్యవస్థ పటిష్టం

## అదనపు కలెక్టర్లు పాఠశాలలను సందర్శించాలి

## కొత్తగా చేరుతున్న పిల్లలకు అనుగుణంగా సౌకర్యాల కల్పన

## అధికారులకు సూచించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం విద్యను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాల్యంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్ల ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు. పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్ల్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై సీఎం అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్నదానంతో ఆకలి తీర్చడం అభినందనీయం

## వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మ వారి దేవాలయం వద్ద బుధవారం అమావాస్య తిథి సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వీ104ఏ రీజియన్ -6 సూర్యాపేట వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంపటి రవితేజ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నదానంతో పేదల,బాటసారుల ఆకలి తీర్చడం అభినందనీయమని అన్నారు.అన్ని దానాల కన్నాఅన్నదానం గొప్పదని అన్నారు.గత కొన్నేళ్లుగా అమావాస్య తిథి రోజున అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగానిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సమాజ సేవలోభాగస్వాములు కావాలని అన్నారు.అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు నెలలుగా వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ, అల్పాహారం పంపిణీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ యమాసంతోష్,ఐఈసీ శింగిరికొండ రవీందర్, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బిక్కుమల్ల కృష్ణ, ఐపీసీలు పబ్బతి వేణుమాధవ్, రాచకొండ శ్రీనివాస్, గుడుగంట్ల విద్యాసాగర్, డిస్ట్రిక్ ఆఫీసర్ జూలకంటి నాగరాజు, ట్రెజరర్ మైలవరపు సతీష్, శ్రీరంగంరాము,దాతలు కందగట్ల రామకృష్ణ, చందా వెంకన్న, భవాని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యానికి నోచుకోని జలాల్ పురం



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

స్వాతంత్రం వచ్చి దాదాపు దశాబ్దాలు అవుతున్న నేటికీ బస్సు సౌకర్యం లేని గ్రామాలు ఉన్నాయంటే పరిస్థితి ఎంత విడ్డూరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు ,నియోజకవర్గం మాండలిక వ్యవస్థ ఏర్పడి ఎందరో ప్రజా ప్రతినిధులు ఎన్నికవుతున్నప్పటికీ మారుమూల ప్రాంత గ్రామాలకు బస్సు సౌకర్యాన్ని కల్పించడంలో పాలకవర్గాలు విపల మౌతున్నాయనిఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు తిరుమలగిరి మండలం జలాల్ పురం గ్రామానికి మాండలిక వ్యవస్థ ఏర్పడిన నుండి నేటి వరకు కూడా బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తిరుమలగిరి మండలానికి మారుమూలన ఉన్న జలాల్పురం గ్రామం నుండి గోట్టిపర్తి రాఘవపురం రాజా నాయక తండా బండ రామారం గుండె పూరి వెలిశాల మాలి పురం గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆ ప్రాంతానికి చెందిన రైతులు ప్రజలు వివిధ పనుల కోసం మండల కేంద్రానికి రావాలంటే ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రజలు తెలిపారు అలాగే విద్యార్థులు ఉన్నత చదువు కోసం తిరుమలగిరి మండల కేంద్రానికి రావడానికి ఆటోల తో పాటు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు అలాగే ఈ ప్రాంత ప్రజలు ఏదైనా అత్యవసర పరిస్థితిలో వైద్యం కోసం ఆస్పత్రికి రావాలంటే నానా యాతన పడాల్సిందే ఆలస్యం అయితే మధ్యలోనే ప్రాణాలు పోవాల్సిందేనని పలువురు తెలిపారు ఈ ప్రాంతం నుండి గతంలో రెండు మార్లు నామమాత్రంగా బస్సు సౌకర్యం కల్పించినా అది వారం లోపే రద్దు చేయడం జరిగిందని ప్రజలు తెలిపారు గతంలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా అధికారుల స్పందించి జలాల్ పురానికి బస్సు సౌకర్యంతో పాటు జలాల్పురం మామిడాల క్రాస్ రోడ్ ఆంజనేయస్వామి గుడి దగ్గర బస్సు రిక్వెస్ట్ స్టాఫ్ నుఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు తొర్రూర్ డిపోకు చెందిన వారు బస్సును ఆ ప్రాంతంలో నిల్పకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి జలాల్ పురం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

## పేద విద్యార్థులకు చేయూతను అందించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్ నందు నిరుపేదల కుటుంబాలకు సుమారు పదిహేను కుటుంబాలకు చెందిన విదార్థిని విద్యార్థులకు తన వంతు సహాయంగా నోట్ బుక్స్ ప్యాడ్లు పలకలు కంబాక్స్ కిట్స్ లను అందజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ పేద విదార్థిని విద్యార్థులకు మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు మన ఎదులాపురం మున్సిపాలిటీ కి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే వారికి చదువుకోవడానికి విధర్థిని విద్యార్థులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు సంగయ్య నాగయ్య అబ్దుల్ కళ్లెం శేష్ రెడ్డి ప్రియాంక నవీన్ మెఫీ వికలాంగుల కేంద్రం నిర్వాహకురాలు ప్రమీల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమాలే పార్టీకి ఊపిరి

### -ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేయాలి

### -సిపిఐ మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రజా ఉద్యమాలే ఊపిరిగా పోరాటాల ప్రాణంగా ప్రజలకు అండగా సిపిఐ పోరాడుతుందని సిపిఐ మండల కార్యదర్శి కర్నాటి భాను ప్రసాద్ అన్నారు. బుధవారం నేలకొండపల్లి సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం ను కర్నాటి కృష్ణయ్య భవనం వద్ద కనకబండి సీతారాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఓట్ల కోసం కాకుండా ప్రజా సమస్యలే ఎజెండాగా నిత్యం ప్రజల మధ్య నిలబడి పోరాడేది సిపిఐ పార్టీ అని అన్నారు. దున్నేవాడికే భూమి కావాలని శ్రమ దోపిడి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకం చేసి తెలంగాణ రైతంగ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. నిత్యవసర సరుకుల ధరలు



ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరుస్తుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ తరపున పోటీ చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు రైతు సంఘం మండల కార్యదర్శి పాల్తియ శ్రీనివాస్ రావు కార్యవర్గ సభ్యులు మల్లెబోయిన ఉపేందర్ కర్నాటి నళిని రాణి రాయల మాదవ్ రావు మాళోతు అయోధ్య పాలపాటి అశోక్ కౌన్సిల్ సభ్యులు చావా గణపతి వల్లలా కృష్ణ పొలంపల్లి నారాయణ కాశబోయిన అయోధ్య మేకల పుల్లయ్య, అనంత పుల్లయ్య యలగాల వేంకటేశ్వర్లు బాలిన కృష్ణంరాజు తమ్మిశెట్టి మమత భూక్యా రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### -కిచెన్ లో మెనూ ప్రకారం భోజనం శుచికరంగా తయారు చేయాలి

### -డ్రగ్స్ (మందుల) కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలి

### -జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మెరుగైన సేవలతో ప్రజల్లో ప్రభుత్వ ఆస్పత్రులపై నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్ బుధవారం ఉదయం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న టాయిలెట్స్ డయాలసిస్ వార్డు ఫార్మసీ స్టోర్ జనరల్ వార్డు కిచెన్ లను తనిఖీ చేసి ఆసుపత్రిలోని రోగులతో కలెక్టర్ మాట్లాడారు. వారికి అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పురుషుల మెడికల్ వార్డు లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎప్పుడు ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చింది డాక్టర్లు చూశారా మందులు ఇచ్చారా పరీక్షలు చేస్తున్నారా నర్సులు సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మనం మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రి ప్రాంగణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని ఏ డ్రగ్ స్టాక్ చివరికి వచ్చినా లేఖ రాసి వదిలేయకుండా వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆసుపత్రిలో కిచెన్ విభాగంపై ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం రుచి, శుచికరమైన ఆహారం అందించాలని ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఉన్న ల్యాబ్ ద్వారా అవసరమైన రోగులకు రెగ్యులర్ గా నిర్ధారణ పరీక్షలు జరపాలని పరీక్ష ఫలితాలను సకాలంలో అందించాలని అన్నారు. పరీక్షల రిజిష్టరును పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేపడుతున్నది ఫలితాలు ఇస్తున్న వివరాలు పరిశీలించారు. పరీక్షల కిట్ల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులకు ఎటువంటి పరీక్షల నిమిత్తం రాయవద్దని కలెక్టర్ తెలిపారు. సమయపాలన పాటించాలని అనుమతి లేకుండా గైర్హాజరు కారాదని అన్నారు. ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్ డిప్యూటీ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్ ఆర్ఎంఓ డా. రాంప్రసాద్ డా. రాంబాబు వైద్యాధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.




# పాక్షిక అక్షరాలను అక్షరాసులుగా మార్చేటువంటి కార్యక్రమం.

### పాలకవీడు మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పాలకీడు మండలం ఎంఈఓ ఇంజమూరి కాటయ్య.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

ప్రభుత్వం అమలు చేస్తున్న న్యూ ఇండియా లెటర్ సి ప్రోగ్రాం లో భాగంగా నిరక్షరాస్యులను,మరియు పాక్షిక అక్షరాలను అక్షరాసులుగా మార్చేటువంటి కార్యక్రమం లో భాగంగా పాలకవీడు మండల కేంద్రంలో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కాటయ్య ఇంజమూరి,మరియు ఏపీవో దుర్గాప్రసాద్,వివిధ మహిళా సహాయక సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులను,మరియు విద్యార్థులను వాలంటీర్లుగా నియమించుకొని,న్యూ ఇండియా లెటర్స్ ప్రోగ్రాములు స్వచ్ఛందంగా అమలుపరిచి,అక్షరాస్యత పెంపొందించే విధంగా కృషి చేయడానికి తగిన విధంగా సన్నద్ధంగా ఉండాలని,మరియు ఆయా గ్రామాలలో సర్వేలు కచ్చితంగా నిరక్ష రాస్యలను నిర్ధారించే విధంగా నిర్వహించాలని,ఆ సర్వేల ఆధారంగా న్యూ ఇండియా లెటర్ సి ప్రోగ్రాం అమలుపరిచి, అక్షరాస్యత పెంచే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు.అంతే కాకుండా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు,కళాశాలలో చదువుతున్న విద్యార్థులు,మరియు ఎవరైనా సరే ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా వాలంటీరుగా పనిచేయవచ్చునని,తద్వారా సమాజ సేవకు దేశంలో ఉన్న నిరక్షరాస్యతను తగ్గించడానికి, అదేవిధంగా అక్షరాస్యతను పెంచడానికి కృషి చేయాలని పేర్కొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025లో జిల్లా ముందంజలో ఉండాలి...!

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2025 లో జిల్లా ను దేశంలో అగ్రగామిగా నిలపాలని...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో అన్ని మండలాల ఎంపీడీవో, ఎం పి ఓ, ఏపీ ఎమ్మెస్, ఏపీవో, అన్ని పంచాయితీ కార్యదర్శులకి ఎస్.ఎస్.జి-2025 పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన...జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్య కార్మికుల పనితీరు బాగుండాలన్నారు. ఎక్కుడ కూడా నీరు నిల్వ ఉండకుండా..సరైన పారిశుద్ధ్య నిర్వహణకు ప్రతీ గ్రామానికి 20 చొప్పున ఇంకుడు గుంతలను నిర్మించాలన్నారు. ఎస్.ఎస్.జి(జి) పారామీటర్స్ అన్నీ సరిగా ఉండేలని... ప్రతి పౌరుని ద్వారా ఎస్ బి ఎం ఎస్ ఎస్ జి -2025 మొబైల్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఇచ్చేలా కృషి చేసి జిల్లా ప్రతిష్టని నిలపాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం స్వచ్ఛ సర్వేక్షన్ కి సంబందించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయితీ అధికారిణి స్వరూప, డి.ఎల్.పి.ఓ వెంకట్ రెడ్డి, ఎస్ బి ఎం - డిసి కర్ణాకర్ పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఉన్నత ప్రమాణాలే లక్షంగా ప్రవేట్ కు పోటీగా విరాజీతుళ్ళున్న ప్రభుత్వ పాఠశాలలు అందులో కృష్ణ కాలనీ పాఠశాల గత సంవత్సరం పదో తరగతిలో 83 మంది విద్యార్థులు పూర్తి చేసి వెళ్లగా, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 110 మంది కొత్త ప్రవేశాలు ఐనవనీ, ఇంకనూ 40 వరకు నూతన విద్యార్థులకు వచ్చే అవకాశం ఉందనీ, ఉపాధ్యాయుల కృషి, తల్లి తండ్రులు తమ పాఠశాల పై నమ్మకం, విద్యాశాఖ ప్రోత్సహం తో ఇప్పటి వరకు 2025-26 లో 410 మంది విద్యార్థులు చదువుచున్నారనీ, ఇంతవరకు ఎన్,ఎం,ఎం,ఎస్ లో 60 వరకు ఎన్నిక కాబడి 4 సంవత్సరాల పాటు ప్రతి ఏటా రూ 12000 చొప్పున స్కాలర్షిప్ పొందుతు, మేధా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఇప్పటి వరకు 10 విద్యార్థులు ఉన్నత విద్యలో మెడిసిన్, ఇంజనీరింగ్ చదువులు, ఉస్మానియా మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీ, ఎన్ ,ఐ,టీ కాలికట్, సీ,బీ,ఐ,టీ, బాసర పాలిటెక్నిక్ తదితర వృత్తి విద్యా కోర్స్ లు, చదువు చున్నారనీ, పాఠశాల లో సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్,సీ,సీ ఎయిర్ వింగ్ శిక్షణ కలదనీ మండల విద్యా శాఖ అధికారి గంప అశోక్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ముగిసిన యుద్ధం

## సంపాదకీయం...

**ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తెలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినితపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి.**



ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధానలు పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జీ7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకుని యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలంలోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారుజామున ఏడు బీ2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగుబడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13న ఈ యుద్ధంలోకి దిగింది. కదనరంగంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆ మూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరానికి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధ విరమణకు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఎందుకంటే ఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరించినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకం ఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జలసంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్‌మార్కెట్లు తలకిందులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకుతున్నాయి. ఇరాన్‌కు మాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదుకుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈ క్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యుద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

## తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా...



**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసాను తెలంగాణ రాష్ట్ర రైతుల బ్యాంకు ఖాతా లో జామచేసి, ఇచ్చిన మాట నిలుపుకుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పేర్కొన్నారు. బుధవారం నంగునూర్ మండలకేంద్రం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ క్షీరాభిషేకం నిర్వహించారు.దేవులపల్లి యాదగిరి మాట్లా డుతూతెలంగాణలోని కోటి 49 లక్షల 39 వేలు 111 ఎకరాలకు రైతు భరోసా నిధులు జమచేసి నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలతో పాటు ఎనో–సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మన్ననలను పొందుతున్నారు. అన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్,చెలికాని యాదగిరి, అనరాజు,దాసరి కిషన్,మోతె కాని కనకయ్య,నవీన్,రజినీకాంత్,లు పాల్గొన్నారు.

## మెజారిటీ దళిత కులాలు ఉన్న దళితవాడలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా చేయాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మెజారిటీ ఉన్న దళిత కులాలు ఉన్న గ్రామాలను ప్రత్యేక పంచాయతీలతో దళిత వాడకు న్యాయం జరుగుతుందని ఎందుకు ఆలోచించరు ?దళిత వాడ పంచాయతీ అయితేనే 59 దళిత కులాలు వారి వారి నివాస ప్రాంతాల్ని అభివృద్ధి చేసుకోగలరు. రాజకీయ రంగాలలో అభివృద్ధి జరగాలంటే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 400 నుండి 500 ఉన్న జనాభా కలిగిన దళితవాడలను తక్షణమే ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లిశ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు ఎస్సీ సబ్ ప్లాన నిధులను దళిత వాడల అభివృద్ధికి దళిత సంక్షేమ కొరకు మాత్రమేఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు గత ప్రభుత్వాలు చేసిన తప్పును చేయకుండా బ్యాంకర్స్ తో సంబంధం లేకుండా ఎలాంటి పోల్చకత్తు లేకుండా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా



లబ్ధిదారులకు నేరుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిఅభయహస్తం ద్వారా 12 లక్షల రూపాయలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

### తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది
### పోలీసులు మరింత కఠినంగా అణచివేయాలి
### యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, అక్షిత బ్యూరో :**





డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఆట



# భారత్ ఓటమికి ఈ 5 తప్పిదాలే కారణం!

**అక్షిత ప్రతినిధి :**



ఇంగ్లాండ్ పర్యటనలో భారత్ తొలి టెస్టులోనే ఊహించని ఓటమిని ఎదుర్కొంది. హెడ్డింగ్లీలో టెస్ట్ ఓటమితో శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలో యువ భారత్‌కు కఠిన పరీక్ష ఎదురైంది. బ్యాటింగ్‌లో ఐదు సెంచరీలు వచ్చాయి. ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు కూడా చేశారు. అయినా చివరికి విజయం మాత్రం ఇంగ్లాండ్ చేతికి వెళ్లింది. మ్యాచ్ మొత్తాన్ని గమనిస్తే టీమ్‌ఇండియా కొన్ని కీలక దశల్లో చేసిన పొరపాట్లు కూడా ఓటమికి ముఖ్య కారణం. అయితే ఈ మ్యాచ్?లో భారత్ ఓడిపోవడానికి పలు కారణాలున్నాయి. భారత తొలి ఇన్నింగ్స్‌లో 430/3 వద్ద పటిష్టంగా కనిపించింది. ఆ దశలో స్కోరు 600కు తీసుకెళ్లాల్సింది. కానీ, ఒక్కసారిగా కుప్పకూలిపోయి 471 వద్దే ఆగిపోయింది. ఆఖరి ఏడు వికెట్లకు కేవలం 41 పరుగులే రావడం బిగ్ షాక్. రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కథ. పంత్, రాహుల్ చక్కగా ఆడినా 333/5 వద్ద ఉన్న భారత్, చివరికి 364కే ఆలౌటైంది. సాయి సుదర్శన్ డెబ్యూట్‌లో నిరాశపరిచాడు. మిడిలార్డర్, అలాగే ఆ తరువాత బ్యాటింగ్ లైనప్ విఫలమవడంతో మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది. ఇంగ్లాండ్ బ్యాటర్లు కీలక దశల్లో కొన్ని పొరపాట్లు చేశారు. తొందరపాటులో షాట్స్ అడగా మంచి క్యాచ్‌లు వచ్చాయి. కానీ, భారత ఫీల్డర్లు వాటిని వదిలేశారు. జైస్వాల్ ఒక్కడే నాలుగు క్యాచ్‌లు నేలపాలు చేశాడు. ముఖ్యంగా బెన్ డకెట్ 97 వద్ద ఉన్నప్పుడు వదిలేసిన క్యాచ్ మ్యాచ్‌ను మలుపు తిప్పిందని చెప్పవచ్చు. ఆ లైఫ్ తర్వాత 149 పరుగులు చేసి మ్యాచ్ హీరోగా నిలిచాడు. పంత్ సైతం కీపింగ్‌లో జాగ్రత్త లేకుండా కనిపించడంతో భారత ఫీల్డింగ్ మొత్తం నిలదొక్కుకోలేకపోయింది. బుమ్రా మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీసి ఇంగ్లాండ్ బ్యాటర్లకు బ్రేక్స్ వేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. సిరాజ్ ప్రభావం చూపలేకపోయాడు. శార్దూల్ అంచనాలను అందుకోలేకపోయాడు. ప్రసీద్ అన్ ఫిట్‌గానే కనిపించాడు. ఓ లెగ్ స్పిన్నర్ లేదా పేసర్ మించి ఉండాల్సింది కానీ, జట్టు కూర్పులో ఆ లోటు స్పష్టంగా కనిపించింది. ప్రత్యామ్నాయాలు లేకపోవడం భారత్‌కు చిక్కు తెచ్చింది. భారత బౌలింగ్?లో బుమ్రాపై ఆధారపడటం అనేది పెద్ద లోపంగా మారింది. మొదటి ఇన్నింగ్స్‌లో మెరుపులు మెరిపించిన అతను, రెండో ఇన్నింగ్స్‌లో దూకుడు తగ్గింది. ఇంగ్లాండ్ టాపార్డర్ అతడిని ఎదుర్కొన్నాక మిగతా బౌలర్లు పూర్తిగా బలహీనంగా మారిపోయారు. బుమ్రా పని చేయనపుడు భారత్ ఆట వెలవెలబోయింది. ఇంగ్లాండ్ ఈ మ్యాచ్‌ను చాలా బాగా ప్లాన్ చేసుకుంది. టాపార్డర్ నిలకడగా ఆడింది. తొలి ఇన్నింగ్స్‌లో పాప్ సెంచరీ, బ్రుక్ అర్ధ సెంచరీతో 465 పరుగులు చేశాడు. నాలుగో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్? 371 లక్ష్యాన్ని మంచి కాన్ఫిడెన్స్?తో ఛేధించింది. ఒకవైపు డకెట్ భారీ సెంచరీ, మరోవైపు క్రాలీ, రూట్ హాఫ్ సెంచరీలు మ్యాచ్?కు టర్నింగ్ పాయింట్లు అయ్యాయి. టీమ్‌ఇండియా తడబాటు సమయంలో ఇంగ్లాండ్ సాఫీగా విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ ఓటమి పెద్ద వైఫల్యం కాకపోయినా, చాలా స్పష్టమైన సందేశాలు ఇచ్చింది. యువ టీమ్ ఉన్నా, అవకాశాలు కోల్పోవడంలో అనుభవ లోటు కనిపించింది. ఫీల్డింగ్ మెరుగుపరచాలి. బ్యాటింగ్‌లో మిడిల్ ఆర్డర్ బలోపేతం చేయాలి. ఒక బౌలర్‌పై ఆధారపడే బదులు, పేస్, స్పిన్ బలాన్ని సమంగా బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. ఇక తదుపరి బర్మింగ్హామ్‌లో జరిగే రెండో టెస్టులో భారత్ తిరిగి పుంజుకోవాలంటే ఈ పొరపాట్లు జరగకుండా కాస్త జాగ్రత్తగా ఆడాల్సిందే.




## చెత్తరికార్డును మూటగట్టుకున్న గిల్..!!

**అక్షిత ప్రతినిధి :**


లీడ్స్‌లోని హెడింగ్లీలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ భారత్‌ను ఘోరంగా ఓడించింది. 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లోని ఈ మొదటి మ్యాచ్ చివరి రోజు చివరి సెషన్ వరకు ఉత్కంఠభరితమైన పోటీని చూసింది. ఇంగ్లాండ్ 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 5 వికెట్లు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఇది ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ క్రికెట్‌లో రెండవ అత్యధిక విజయవంతమైన పరుగుల వేట అని చెప్పవచ్చు. ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ చివరి రోజున 149 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి ఇంగ్లండ్ విజయానికి పునాది వేశాడు. ఇప్పుడు భారత్ 148 సంవత్సరాల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒకే మ్యాచ్‌లో ఐదుగురు బ్యాట్స్‌మెన్ నుండి సెంచరీలు సాధించినప్పటికీ ఓటమిని ఎదుర్కొన్న మొదటి జట్టుగా నిలిచింది.రిషబ్ పంత్ రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలు (134, 118) సాధించగా.. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ (147), యశస్వి జైస్వాల్ (101), కేఎల్ రాహుల్ (137) కూడా సెంచరీలు చేశారు. కానీ ఈ సెంచరీలన్నీ కూడా వృధా అయ్యాయి. ఈ ఓటమితో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా తన తొలి టెస్ట్ మ్యాచ్‌ను కూడా కోల్పోయాడు. ఈ మ్యాచ్ అనేక చారిత్రక రికార్డులను సృష్టించింది. ముఖ్యంగా ఓటమి ఉన్నప్పటికీ భారత బ్యాటింగ్ పరంగా...అత్యధిక వ్యక్తిగత సెంచరీలు చేసిన జట్టుగా భారత్ కొత్త రికార్డును సృష్టించింది. రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు చేసిన యశస్వి జైస్వాల్, శుభ్‌మాన్ గిల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ లు మంచి ఆటతీరు కనబరిచారు. భారత జట్టు మొత్తం 5 సెంచరీలు చేసింది. ఇది ఓడిపోయిన జట్టు సాధించిన విజయం అని చెప్పవచ్చు. అంతకుముందు ఈ రికార్డు 1928/29లో ఆస్ట్రేలియా పేరు మీద ఉంది. ఆ సమయంలో వారు ఇంగ్లాండ్‌పై 4 సెంచరీలు చేశారు. టీమిండియా మొత్తం 835 పరుగులు చేసింది. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఓడిపోయినప్పటికీ ఏ జట్టు అయినా చేసిన నాల్గవ అత్యధిక పరుగులు. మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. టాప్-4లో ఈ రికార్డు ఇంగ్లాండ్‌పై మూడుసార్లు నమోదు చేసింది. అది కూడా బెన్ స్టోక్స్, బ్రెండన్ మెకల్లమ్ కెప్టెన్సీలో.

# సాఫ్రాన్ ఫైటర్ జెట్ సెంటర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఫ్రెంచ్‌కు చెందిన విమాన ఇంజిన్ల తయారీ సంస్థ సాఫ్రాన్ రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చింది. ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో వందేండ్లకుపైగా చరిత్ర ఉన్న సాఫ్రాన్.. హైదరాబాద్‌లో ఇప్పటికే రెండు ప్రపంచస్థాయి ఉత్పాదక కేంద్రాలను ఏర్పాటు చేసింది. తాజాగా మంగళవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో సాఫ్రాన్ జనరల్ మేనేజర్ పియరీ ఫెర్నాండెజ్ కొత్త పెట్టుబడులను ప్రతిపాదించారు. నూతనంగా ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ కేంద్రాన్ని నెలకొల్పబోతున్నట్టు ఆయన ప్రకటించారు. రఫేల్, ఎం 88 ఫైటర్ జెట్ ఇంజిన్ల నిర్వహణ, ఓవర్ హాలింగ్ పనులు ఇక్కడే నిర్వహించడానికి వీలు పడనున్నదన్నారు. తద్వారా వచ్చే ఏడాది చివరి నాటికి కొత్తగా 150 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని, అనంతరం దశలవారీగా మరో 750 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్టు వెల్లడించారు.

ప్రస్తుతం రఫేల్ యుద్ధ విమానాల ఇంజిన్లకు కీలక విడిభాగాలను తయారు చేస్తున్న సాఫ్రాన్ .. ఇకడి నుంచే ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నది కూడా. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. భావితరాల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబోతున్న ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ఫ్రెంచ్ కంపెనీలను ప్రోత్సహించాలని ఇఫీ ప్రతినిధులను కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి అనుకూలతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'తెలంగాణ బ్రాండ్‌ను విశ్వవ్యాప్తం చేయాలనే దూరదృష్టితోనే సీఎం రేవంత్ రెడ్డి 30 వేల ఎకరాల్లో పీపీపీ విధానంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టారని, అంతర్జాతీయ భాగస్వామ్యంతో ఈ నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నదే తమ సంకల్పమన్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# బిజినెస్..

## దేశంలో 30కోట్ల 5జీ కస్టమర్లు

### స్మార్ట్‌ఫోన్లలో రోజుకు 1జీబీకిపైగానే డాటా వినియోగం ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్ట్‌లో వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

గత ఏడాది చివరి నాటికి దేశంలో 5జీ వినియోగదారులు 29 కోట్లకు చేరారని మంగళవారం విడుదలైన ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్టులో తేలింది. మొత్తం భారతీయ మొబైల్ వినియోగదారుల్లో ఇది 24 శాతమని పేర్కొన్నది. అలాగే ఒక్కో స్మార్ట్‌ఫోన్ యూజర్ నెలకు 32 జీబీ డాటాను వాడుకున్నారని ఈ తాజా నివేదికలో ఎరిక్సన్ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే 2030కల్లా ఇంచుమించుగా మూడురెట్లు పెరిగి దేశీయ 5జీ సబ్‌స్క్రైబర్లు దాదాపు 98 కోట్లకు చేరుకోవచ్చని (దేశీయ మొబైల్ వాడకందారుల్లో 75 శాతం), నెలకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల డాటా వాడకం 62 జీబీని తాకవచ్చని అంచనా వేసింది. ఇక 2030 నాటికి దేశంలో 4జీ కస్టమర్లు ప్రస్తుతంతో పోల్చితే సుమారు 60 శాతం పడిపోయి 23 కోట్లకు పరిమితం కావచ్చుంటూ ఈ అప్‌డేటెడ్ రిపోర్టులో స్వీడిష్ టెలికం కంపెనీ చెప్పింది. నిరుడు నవంబర్‌లో విడుదల చేసిన రిపోర్టులో 2030 నాటికి దేశంలో 5జీ యూజర్లు 97 కోట్లకు పెరగవచ్చని, 4జీ కస్టమర్లు 24 కోట్లుగా ఉంటారని అంచనా వేసింది. నెలవారీ డాటా వినియోగం కూడా స్మార్ట్‌ఫోన్‌కు 66 జీబీగా ఉండొచ్చన్నది. అయితే తాజా నివేదికలో ఈ నెంబర్లను సవరించింది.

# మాజీ మంత్రి హరీష్ రావుని కలిసిన రాజేష్ గౌడ్



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని, బుధవారం చేర్యాల మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ఆకుల రాజేష్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ చేర్యాల అంటే గులాబీ జెండా అడ్డా అని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మన పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, మొదటి నుండి పార్టీ జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపునిస్తూ రానున్న మన ప్రభుత్వం లో తప్పకుండ అవకాశలు కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీల గురుంచి ప్రజలకి వివరించాలని, అలాగే రైతు బంధు ఎగ్గొటిన రేవంత్ సర్కార్ పై పార్టీ యువత సోషల్ మీడియా వేదిక గా ప్రశ్నిచాలని కోరారు.

# బిఆర్ఎస్ యువ నాయకుడు కొప్పు కృష్ణరాజు ఆకస్మిక మృతి.

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి**



:బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు కొప్పు కృష్ణరాజు ( 40 ) ఆకస్మికంగా మరణించారు. ఆదిబట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ గా ఇటీవల వరకు బాధ్యతలు నిర్వర్తించిన కృష్ణరాజు మృతితో ఆయన స్వగ్రామం మంగల్ పల్లిలో విషాద ఛాయలు అలముకున్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనకు నగరంలోని యశోదా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇటీవలే కోలుకుంటున్న ఆయనకు బుధవారం తెల్లవారుజామున తీవ్రమైన గుండెపోటు రావడంతో ఆయన తుదిశ్వాస విడిచారు.



కృష్ణరాజు ఆకస్మిక మృతి పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సౌమ్యుడుగా చిన్న వయసులోనే మంచి పేరు సంపాదించుకున్న కృష్ణరాజు మరణం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణరాజు మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. కృష్ణరాజు తల్లి అంజమ్మ సర్పంచ్ గా , తండ్రి జంగయ్య ఎంపిటిసి గా పనిచేశారు. తండ్రి జంగయ్య ప్రస్తుతం ఆదిబట్ల మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కృష్ణరాజు కు భార్య , కుమారుడు , కుమార్తె ఉన్నారు. రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ , మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య , మాజీ ఎంపిపి కృపేష్ , ఆదిబట్ల మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి , సీనియర్ నాయకులు పాశం లక్ష్మీపతి గౌడ్ , పల్లె గోపాల్ గౌడ్ , కల్వకోల్ రవీందర్ రెడ్డి , జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి , మాజీ వైస్ చైర్మన్ కోరె కళమ్మ , మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు , రమేశ్ గౌడ్ , చీరాల రమేశ్ , కౌన్సిలర్లు వనం శ్రీనివాస్ , మహేందర్ , నారని కవిత , మర్రి రాంరెడ్డి , పాండురంగారెడ్డి , కంతి సంధ్య , పాశం రవీందర్ గౌడ్ ,జెర్కోని రాజు , శివసాయి తదితరులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి


## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**

భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు.



అడ్డగూడూరు మండల పరిధిలోని చౌళ్ల రామారం గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యవర్గ సభ్యులు ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకులో వెలుగులు నింపిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాయడం వల్లే ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ వర్తిస్తుందన్నారు. బడుగు బలహీనలు జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న, శ్రీరాముల జ్యోతి అయోధ్య, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్ర నాథ్, ఎమ్మార్పీఎస్ నాయకులు తలపాక మహేష్, మందుల కిరణ్, మందుల యాకన్న, మందుల మహేష్, కూడలి భాస్కర్, గూడెల్లి బాబు, మందుల సోమన్న, దర్శనాల మహేందర్, శేఖర్,యాదగిరి, రాజు పాల్గొన్నారు.



# మెట్రో విస్తరణపై కేంద్రం నిర్లక్ష్యం

## కేబినేట్‌లో చర్చించకపోవడం విచారకరం

## ఎన్నిమార్లు విన్నవించినా పట్టించుకోరా

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి**

హైదరాబాద్ మెట్రో ఫేజ్-2పై కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. అనేక పర్యాయాలు కేంద్రమంత్రులను, ప్రధానిని కలిసి సిఎం విన్నవించినా ఆమోదం దక్కకపోవడం విచారకరమన్నారు. తాజాగా కేబినేట్‌లో ఈ అంశం చర్చించక పోవడం తెలంగాణకు తీరని అన్యాయమని భావిస్తున్నామని అన్నారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ముగ్గురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్రమంత్రులు కుమారస్వామి, పీయూష్ గోయల్, శ్రీపాద యశోనాయక్‌లను కలిసిన శ్రీధర్‌బాబు.. కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలకు కేటాయించిన భూముల అంశంపై చర్చలు జరిపారు. సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలని కోరారు. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2పై కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమన్నారు. దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రధాని, కేంద్రమంత్రిని కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. మెట్రోపై ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం నిర్ణయం తీసుకోలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర క్యాబినెట్‌లో మెట్రోకు అనుమతి వస్తుందని భావించామన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు.

# తాడ్వాయి విలేఖరి పై దాడి ని తీవ్రంగా ఖండించిన పాత్రికేయులు

## తాసిల్దార్ కి వినతి పత్రం.



**ములుగు అక్షిత బ్యూరో,**

తాడ్వాయి మండల ఆంధ్రజ్యోతి విలేఖరి పై కొంతమంది దుండగులు దాడి చేయటాన్ని నూగూరు వెంకటాపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా బుదవారం సమావేశమై తీవ్రంగా ఖండించింది. తాడ్వాయి ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకాంత్ పై దాడి చేసినదుండగులను కఠినంగా శిక్షించాలని, అవినీతి అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే, జర్నలిస్టులపై రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న, దుండగులు, రౌడీలు, దాడి చేయడం పట్ల, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నుండి ప్రదర్శనగా వెళ్ళి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. విది నిర్వహణలో ఉన్న జర్నలిస్టులపై దాడులు జరగకుండా ప్రభుత్వ పరంగా రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బాచినేని ప్రవీణ్ కుమార్, కలకోట సంతోష్ కుమార్ ,ఎస్. సత్య నారా యణ,రాజేంద్రప్రసాద్,హరిక్రిష్ణ, అశోక్, సమ్మయ్య, కే. ప్రసాద్, గోపి, రాజు, రవి, ముత్తినేని, వాసం నాగరాజు, భాస్కర్, రాంబాబు, గో పి, ఇంకా పలువురు ప్రంట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**రాయపర్తి అక్షిత ప్రతినిది**



మండలంలోని వెంకటేశ్వరపల్లి, కొత్తూరు గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మెతుకు ఉప్పలయ్య , కందికట్ల కొమరమ్మ, శెట్టి దేవరాజ్ కుటుంబాలను బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఫౌండేషన్ ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పిస్తూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం 5 కేజీల ఆయిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బిద్దం వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు లేతకుల మధుకర్ రెడ్డి, ఎండీ యూసఫ్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చందు సతీష్,స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ కందికట్ల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దొమ్మటి సుభాష్, పిఎసిఎస్ డైరెక్టర్ చిప్ప శ్రీనివాస్, పార్టీ ముఖ్య నాయకులు పాలేపు శ్రీనివాస్, నాల్లం శంకరయ్య, దొడ్డు సమ్మయ్య, నాల్లం లక్ష్మి నారాయణ, కందికట్ల శ్రీనివాస్, మేర నారాయణ, గాదె హరీష్, బీమని రమేష్, బీమని యాదగిరి, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, సుధగాని రంజిత్ గౌడ్, పొన్నం కుమారస్వామి, కాసోజు యాకమాచారి, ఎనగందుల సామ్రాట్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డిని కలిసిన సమాచార కమిషనర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిది**

సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రియాంక రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లు వెల్లడించారు.



# అంతరిక్షంలోకి అడుగుపెట్టిన శుభాంశు శుక్లా

## కెనడీ స్పేస్ సెంటర్ నుంచి అంతరిక్ష ప్రయోగం సక్సెస్

## స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా మరో ముగ్గురితో కలసి ప్రయాణం

**న్యూఢిల్లీ, అక్షిత బ్యూరో,**

భారత వైమానిక దళ గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి విజయవంతంగా దూసుకెళ్లారు. దీంతో అతను మరో చరిత్ర సృష్టించారు. శుభాన్షు కక్ష్యకు చేరుకున్న రెండవ భారతీయుడు , అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి ప్రయాణించిన మొదటి భారతీయుడు అయ్యారు. ఈ ప్రయోగం బుధవారం ఫ్లోరిడాలోని నాసాకు చెందిన కెన్నెడీ స్పేస్ సెంటర్ నుండి స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌక ద్వారా జరిగింది. ఆక్సియం-4 మిషన్ ఒక ప్రైవేట్ అంతరిక్ష విమాన వెంచర్. శుక్లాతో పాటు మరో ముగ్గురు అంతర్జాతీయ వ్యోమగాములు అంతరిక్షంలో చేరారు.శుభాన్షు అంతరిక్షయాత్ర భారతదేశ అంతరిక్ష కార్యక్రమంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 41 సంవత్సరాల తర్వాత ఒ భారతీయుడు అంతరిక్షంలోకి ప్రయాణించడం ఇదే మొదటిసారి. 1984లో భారత వైమానిక దళ అధికారి, స్క్వాడ్రాన్ లీడర్ రాకేశ్ శర్మ అంతరిక్షంలోకి దూసుకెళ్లిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించారు. కజకిస్తాన్ నుంచి సోవియెట్ అంతరిక్ష నౌకలో సోయెజ్ -టి-11 అంతరిక్ష నౌకద్వారా అంతరిక్షంలోకి దూసుకెళ్లిన భారతీయుడు అయ్యాడు. నాలుగు దశాబ్దాల తర్వాత మరో అద్భుతం ఇది.శుభాన్షు శుక్లా కక్ష్యలోకి దూసుకెళ్లడం ద్వారా భారత అంతరిక్షచరిత్రలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టాడు. అలాగే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం( ఐఎస్ ఎస్ ) ప్రయోగాలు చేస్తున్న మొదటి భారతీయపౌరుడిగా రికార్డులకు ఎక్కాడు, రాకేశ్ శర్మ చారిత్రాత్మక అంతరిక్షయాత్ర జరిగిన తర్వాత ఒక సంవత్సరానికి 1985లో జన్మించిన శుక్లా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కెప్టెన్, ప్రస్తుతం వ్యోమగామి. ఆక్సియమ్ స్పేస్ యాక్స్ -4 మిషన్లో భాగంగా ఎ÷-లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి స్పేస్ ఎక్స్ డ్రాగన్ అంతరిక్షనౌకను ప్రయోగించారు. బుధవారం ఫాల్కన్ -9 లోని మెర్లిన్ ఇంజన్లు నిప్పులు చిమ్ముకుంటూ స్పేస్ ఎక్స్డాగ్రాన్ ను ఎర్త్ ఆర్బిట్ లోకి తీసుకెళ్లింది. నిర్దేశిరచిన ఖచ్చితత్వంతో ఫాల్కన్-9 డ్రాగన్ ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. రెండోదశలో డ్రాగన్ మరింత ముందుకు దూసుకెళ్లి అంతరిక్ష ప్రయోగశాల వైపు సాగింది. ప్రయోగం ప్రారంభం కావడానికి ఓ గంటముందు శుక్లా, ఇతర వ్యోమగాములు తమతమ కుటుంబ సభ్యులకు వీడ్కోలు పలికారు. శుక్లా భార్య,పిల్లలు కూడా శుభాకాంక్షలు చెప్పారు. విఘ్నాలతో ఆలస్యమైన అంతరిక్ష ప్రయాణం కొన్ని విఘ్నాల కారణంగా మే 28నే జరగాల్సిన ఈ ప్రయోగం ఆలస్యం అయింది. సాంకేతిక లోపాలు,ఫాల్కన్ -9, డ్రాగన్ అంతరిక్ష నౌక, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణ పరిస్థితులు, ఇలా ఎన్నో కారణాల వల్ల జాప్యం జరిగింది. నలుగురు వ్యోమగాములు దాదాపు నెల్లాళ్లపాటు నిర్బంధంలో ఉండాల్సివచ్చింది. స్పెస్ ఎక్స్, ఆక్సియమ్, నాసా, ఇస్రో నిపుణులు లోపలన్నింటినీ విజయవంతంగా చక్కదిద్దారు. ఎట్టకేలకు బుధవారంనాడు విజయవంతంగా ప్రయోగం జరిగింది. అంతరిక్ష ప్రయాణంలో విఘ్నాలు ఓ భాగం, మిషన్ ఆలస్యం అయినా యాక్స్-4 సిబ్బంది ఉత్సాహంగా అంతరిక్ష కేంద్రానికి సురక్షితమైన,విజయవంతమైన ప్రయాణంకోసం ఎదురు చూశారని మిషన్ కమాండర్ పెగ్గి విట్సన్ తెలిపారు.ఎఎక్స్ ? సిబ్బందితో డ్రాగన్ అంతరిక్ష నౌక ప్రస్తుతం భూమి నుంచి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రాన్ని కలిసేందుకు నిర్దేశిరచిన భూ కక్ష్యలో తిరుగుతోంది.మిశన్ పైలట్ అయిన శుక్లా అంతరిక్ష కేంద్రానికి సాగుతున్న ప్రయాణాన్ని పరిశీలిస్తారు. గతంలో మిగ్ -21, మిగ్ -29, డోర్నియర్, ఎఎన్- 32, సుఖోయ్ -30వంటి పలు విమానాల టెస్ట్ పైలెట్ అయిన శుక్లా డ్రాగాన్ అంతరిక్ష నౌక పైలట్ గా కీలకపాత్ర వహిస్తున్నారు. భారతీయ వ్యోమగామి శుభాన్షు శుక్లాను ఆయన అంతరిక్ష సహచరులు షుక్స్ అని వ్యవహరిస్తారు.శుక్లాతో పాటు ఎఎక్స్- 4 మిషన్ కు నాయకత్వం వహిస్తున్న అమెరికన్ వ్యోమగామి డాక్టర్ పెగ్గీ విట్సన్.అంతరిక్షంలో 675 రోజులు గడిపిన అనుభవజ్ఞుడు ఉన్నారు. మిగతా ఇద్దరు మిశన్ నిపుణులు పోలెండ్ కు చెందిన సవోస్జ్ ఉజ్నాన్స్కి, హంగేరికి చెందిన డిబోర్ కాపు. డ్రాగన్ మిషన్లు 1,000 కంటే ఎక్కువ సైన్స్, పరిశోధన ప్రాజెక్టులను ప్రారంభించాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో శుభాన్షు శుక్లా భారతీయ శాస్త్రవేత్తలు రూపొందించిన ఏడు అత్యాధునిక ప్రయోగాలను నిర్వహిస్తారు. సుక్ష్మ గురుత్వాకర్షణ( మైక్రో గ్రావిటీలో) జీవశాస్త్రం, ఆహారం, వైద్యం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రయోగాలు నిర్వహిస్తారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ ‘సింధు’

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిది**

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన ‘ఆపరేషన్ సింధు’ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. ‘జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం’ అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.






# ధనుష్ ..మీరెంత మంచి వారో

## ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక




కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్ లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్ కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి' అంటూ ధనుష్ దిగిన సెల్ఫీ ని షేర్ చేశారు రష్మిక. తాజాగా రష్మిక మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# విజయ్ లవ్‌లో త్రిష ...అంటూ పుకార్లు

ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్ తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్ గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు.



# హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్

తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.



# నవీన్ చంద్ర షో టైమ్ ట్రైలర్ విడుదల

టాలీవుడ్ యువ నటుడు నవీన్ చంద్ర, పొలిమేర ఫేం కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షో టైమ్'. ఈ సినిమాకు మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. నరేష్, రాజా రవీంద్ర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అనుకోకుండా మర్డర్ చేసిన నవీన్ చంద్ర కామాక్షి దంపతులు.. ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారు అనే కథతో ఈ సినిమా రాబోతుంది.



# రైస్ మిల్లుల దినసరి కూలీ రేట్లు పెంపు



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ రైస్ మిల్లులలో పని చేస్తున్న దిన కూలీల రేట్లను పెంచేందుకు రైస్ మిల్లర్స్ అంగీకరించారని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి. వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు ఘంటా సంతోష్ రెడ్డిలతో వివిధ కార్మిక సంఘాల నాయకులు బుధవారం సమావేశం జరిపి చర్చల్లో దినసరి కూలీ 555 రూపాయలుండగా మరో 65 రూపాయలు పెంచేందుకు, ఆదివారం పని చేస్తే అదనంగా ఇచ్చే 90 రూపాయలను వంద రూపాయలకు, సంవత్సరానికి గతంలో బోనస్ రూ,2,000లు ఉండగా ప్రస్తుతం రూ. 2300లకు పెంచేందుకు అంగీకరించారు. సమావేశంలో టీఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.అంజిబాబు, దినసరి కూలీల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, వెంకన్న, పిచ్చయ్య, కనకయ్య, సుమన్, శంకర్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అమలు తర్వాతే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలి.

## కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు మధు

అక్షిత న్యూస్, వేములపల్లి:



ఎన్నికలకు ముందు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేసి స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామనిచెప్పిన మాట నిలబెట్టుకొని బీసీ రిజర్వేషన్ల అమలు తర్వాతే స్థానిక సంస్థలు గ్రామపంచా యితీ ఎన్నికలు నిర్వహిం చాలని కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, వేములపల్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు అన్నారు. బుధవారం స్థానికంగా అయన మీడియా తో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ పార్టీ చెప్పిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు సమూచిత స్థానం కల్పించి ప్రజాపాలన లో భాగస్వామ్యం చేసేందుకు తక్షణమే బీసీ రిజర్వేషన్ ను అమలు చేసి ఆపై స్థానిక సంస్థలఎన్నికలు నిర్వహించి బిసి లకు 42శాతం టికెట్లు కేటాయించి న్యాయం చేయాలని అయన కోరారు. బీసీ రిజర్వేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించినట్లయి తే బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేసి ఆపై ఎన్నికలు నిర్వహిం చాలని లేనట్లాయితే బీసీలు కాంగ్రేస్ పార్టీకి దూరమయ్యే పరిస్థితులు ఉన్నాయని అయన తెలిపారు. కాంగ్రేస్ పార్టీ అధిష్టానం ఈ మేరకు నిర్ణయం తీసుకొని తక్షణమే బీసీ రిజర్వేషన్ ను అమలు చేసి ఆ తరువాత మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కల్వకుర్తి రెండవ ఎస్సై రాంచందర్ జీ...

నాగర్ కర్నూలు , జూన్ ( అక్షిత న్యూస్ )



నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏసీబీ అధికారులు ఓ భూ వివాదంలో రెండవ ఎస్సై రాంచందర్ జి కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య అనే బాధితుడు నుంచి పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు.కల్వకుర్తి రెండవ ఎస్సై రాంచందర్ జీ... కల్వకుర్తి జూన్ ( మెట్రో న్యూస్ ) నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏసీబీ అధికారులు ఓ భూ వివాదంలో రెండవ ఎస్సై రాంచందర్ జి కల్వకుర్తి మండలంలోని గుండూర్ గ్రామానికి చెందిన నంబి వెంకటయ్య అనే బాధితుడు నుంచి పదివేల రూపాయల లంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు.

# రాయపర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

రాయపర్తి అక్షిత ప్రతినిధి

రాయపర్తి పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని, స్టేషన్ అధికారి, సిబ్బంది పనితీరుపై సిపి ఆరా తీశారు . వారు మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వేస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ముత్యం రాజేందర్, సంపత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అంగుష్టమాత్రుడితో అపర భగీరథుడికి పోలికా..?

## ఏ బేసిన్ ఎక్కడుందో రేవంత్‌కు తెలుసా..? : నిరంజన్‌రెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

అంగుష్టమాత్రుడితో..అపర భగీరథుడు కేసీఆర్‌కు పోలికా.. అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఏ బేసిన్ ఎక్కడుందో తెలియదు.. దేవాదుల ఎక్కడుందో తెలియదు.. మరి కేసీఆర్ వచ్చి మీకు ఏం చెప్పాలి. తెలంగాణ ప్రాజెక్టులు, కేంద్రం తీరుపై నిండు శాసనసభలో కేసీఆర్ సమూలంగా వివరించారు.. అప్పుడు నీవున్న పార్టీ సభ నుండి పారిపోయిందని ఎద్దేవా చేశారు. మీరు లేవనెత్తే అంశాలకు శాసనసభలో ఉన్న కేటీఆర్, హరీష్ రావు లేదా గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డిలు సమాధానం ఇస్తారు.. వారు చెప్పే అంశాలకు ప్రజలు కన్విన్స్ అవుతారో లేదో చూద్దాం. మీరు ఎన్ని గంటలు మాట్లాడతారో.. దమ్ముంటే వీళ్లకు కూడా అంతే సమయం మైక్ కట్ చేయకుండా ఇవ్వండి అని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ కూలి ఎనిమిది మంది మరణించారు.. వారి శవాలను బయటకు తేలేకపోయారు అయినా మీకు సిగ్గు లేదు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే వాటిని బాగు చేయకుండా కాళేశ్వరం కూలేశ్వరం అని అంటారా కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం అని చెబితే రాష్ట్రంలో బడి పిల్లలకు కూడా అర్థం అయింది కానీ.. రేవంత్ రెడ్డికి అర్థం కాకుంటే మేము ఏం చేస్తాం.. తెలంగాణ ప్రాజెక్టులకు నీటి లభ్యత లేదు అని అనేకమార్లు చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాశాడు.. మరి ఇప్పుడు ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడి నుండి వస్తాయి..? కేంద్రం ఎందుకు వివక్ష చూపుతుంది.. అకారం కోసం ఆంధ్రప్రదేశ్‌కు అనుమతులు ఇస్తారా? పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ అనుమతి తప్ప అన్నీ ఉన్నాయి.. పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు లేవని కేంద్రం డీపీఆర్ వెనక్కు పంపింది.. మరి సీఎం ఏం చేస్తున్నాడు.. అని నిరంజన్ రెడ్డి నిలదీశారు. విభజన చట్టం ప్రకారం కొత్తగా ఏ ప్రాజెక్టు కట్టినా అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనుమతి తీసుకోవాలని చెప్పింది.. కానీ అసలు సమావేశమే ఏర్పాటు చేయకుండా రూ. 82 వేల కోట్లతో గోదావరి బనకచర్లకు అనుమతులు ఎందుకు కేంద్రం ఆ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడం వెనక అసలు వ్యవహారం కేంద్రంలో చంద్రబాబు మద్దతు ఇవ్వడమే కారణం కాదా బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం తిరస్కరించాలి.. దానికి ఎలాంటి అనుమతులు కేంద్రం ఇవ్వకూడదు. దానికి ఎలాంటి అనుమతులు వచ్చినా తెలంగాణకు శాశ్వత ప్రమాదం తప్పదు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులను అడ్డుకోవాలి. కేసీఆర్ మీద, కాళేశ్వరం మీద మాట్లాడడం మానేసి బనకచర్ల అనుమతుల మీద కేంద్రంతో పోరాడాలి. ఒక్కసారైనా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని సీఎం, మంత్రులు పూర్తిగా పరిశీలించారా అసలు నీళ్లు ఎలా పారుతాయో వీరికి తెలుసా అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో 90 శాతం పనులు పూర్తయ్యాయి.. కనీసం పది శాతం పనులు పూర్తి చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు.. పాలమూరు బిడ్డనని చెప్పుకుంటూ ఎందుకు పూర్తి చేయడం లేదు. ఈ ప్రభుత్వం చివరిదశలో నీళ్లిచ్చి కేసీఆర్ పెండింగ్ పెడితే మేము పూర్తి చేశాం అని చెప్పుకునే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రి చనిపోతే దినవారాలకు నీళ్లు లేవని శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు రికార్డులలో ఉన్నాయి.. ఆ దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీనే.. అప్పుడు రేవంత్ తెలుగుదేశం పార్టీలో ఉన్నాడు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాంగ్రెస్ పార్టీ నీళ్లు ఇచ్చింది కేవలం 13 వేల ఎకరాలకే.. కేసీఆర్ హయాంలో దానిని 4 లక్షల ఎకరాలకు పైగా సాగునీళ్లు ఇచ్చాం.. కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ. 5789 కోట్లు ఖర్చయ్యాయి.. అందులో రూ. 4 వేల కోట్లు కేసీఆర్ హయాంలోనే ఖర్చయ్యాయి. పైసలు ఖర్చు చేసిన ప్రతిసారీ కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ అభాండాలు మోపలేదు.. సీఎం స్థానంలో ఉంటూ నిత్యం కేసీఆర్‌ను ఆడిపోసుకోవడం శోచనీయం. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమంలో కేసీఆర్ తనను నిత్యం దూషించిన వారిని కూడా అక్కున చేర్చుకున్నారు.. అది నిజమైన నేతల లక్షణం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# తేజేశ్వర్ కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి



తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన సర్వేయర్ తేజేశ్వర్ హత్య కేసులో ట్విస్టుల మీద ట్విస్టులు, ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అయితే ఈ కేసులో ప్రధాని నిందితుడైన బ్యాంక్ మేనేజర్ తిరుమలరావును పోలీసులు బుధవారం శంషాబాద్ ఎయిర్‌ఫోర్ట్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను పెళ్లైన నెల రోజులలోపే భార్య ఏకంగా ఐదు సార్లు హత్య చేసేందుకు ప్రయత్నించింది. ఫైనల్‌గా ఆరోసారి ఆమె అనుకున్నది సాధించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాకు చెందిన తేజేశ్వర్ భార్య ఐశ్వర్య.. నెల రోజుల క్రితం తేజేశ్వర్‌ను ప్రేమ వివాహం చేసుకుంది. కానీ, అంతకంటే ముందు ఐశ్వర్యకు కర్నూల్‌లోని ఓ బ్యాంక్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న తిరుమలరావు అనే వ్యక్తితో సంబంధం ఉంది. తిరుమలరావు పనిచేసే బ్యాంక్‌లో ఐశ్వర్య తల్లి పనిచేసేది. ఈ క్రమంలోనే ఆమెకు, బ్యాంక్ మేనేజర్ తిరుమలరావుకు శారీరక సంబంధం ఏర్పడింది. ఆ తర్వాత తిరుమలరావుకు ఐశ్వర్యతో కూడా పరిచయం అయింది. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారింది. తిరుమలరావుకి అప్పటికే వివాహం అయినా అతనికి పిల్లలు లేరు. దీంతో.. ఐశ్వర్యను రెండో వివాహం చేసుకోవాలని తిరుమలరావు భావించాడు. అందుకే ఐశ్వర్య కూడా ఒప్పుకుంది. ఇలా ఏకకాలంలో తల్లీ కూతుళ్లతో తిరుమలరావు సంబంధం కొనసాగించాడు. కానీ, గద్వేల్‌కు చెందిన సర్వేయర్ తేజేశ్వర్‌ను ఐశ్వర్య పెళ్లి చేసుకుంది. కానీ పెళ్లైన కొన్ని రోజులకే తిరుమలరావుతో ఐశ్వర్య మళ్లీ టచ్‌లోకి వెళ్లింది. ఎలాగైనా తేజేశ్వర్‌ను వదిలించుకొని నీతో వచ్చేస్తానంటూ అతనికి చెప్పింది. దీంతో తిరుమలరావు, ఐశ్వర్య కలిసి తేజేశ్వర్ హత్యకు ప్లాన్ వేశారు. తిరుమలరావు తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు కొంత మందికి 75 వేల సుపారీ ఇచ్చాడు. అతడి వద్ద డబ్బు తీసుకున్నవారిలో ప్రధాన నిందితుడైన మనోజ్ అనే వ్యక్తి. తేజేశ్వర్ సర్వేయర్ కావడంతో సర్వే పేరుతో అతణ్ని బయటకు తీసుకెళ్లాడు. ఈనెల 17న తేజేశ్వర్ ను ల్యాండ్ సర్వే పేరుతో నగేష్, పరశురాం, రాజు అనే ముగ్గురు వ్యక్తులు ఇంట్లోంచి బయటకు పిలిచారు. కారులో ఎక్కించుకొని తీసుకెళ్లారు. ముందు సీట్లో కూర్చున్న తేజేశ్వర్ మెడ పట్టుకొని రాజు, పరశురామ్ కత్తితో పొడిచారని తెలిపారు పోలీసులు. ఆ తరువాత డ్రైవర్ సీట్లో ఉన్న నగేష్ తేజేశ్వర్ కడుపులో కత్తితో పొడిచాడన్నారు. చనిపోయిన తరువాత కర్నూలు శివారులో మృతదేహాన్ని పడేశారు. డెడ్‌బాడీని చూసిన తరువాత సుపారీ బ్యాచ్ కి రూ. 2లక్షలు ఇచ్చాడు తిరుమలరావు. మర్డర్‌కు ముందు బ్యాంక్ నుంచి తిరుమలరావు రూ. 20 లక్షల లోన్ తీసుకున్నాడు. ఆ హత్య తరువాత ఐశ్వర్యతో కలిసి లడఖ్ వెళ్లేందుకు తిరుమలరావు ప్లాన్ వేసుకున్నాడు. అయితే తేజేశ్వర్ కనిపించడం లేదంటూ అతని తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని.. తేజేశ్వర్ ఫోన్ లోకేషన్ ఆధారంగా గద్వేల్ పోలీసులు కర్నూల్‌కు వెళ్లి ఓ చెరువు వద్ద తేజేశ్వర్ మృతదేహాన్ని కనిపెట్టారు. మృతదేహంపై అమ్మ అనే పచ్చబొట్టు ఆధారంగా అది తేజేశ్వర్ మృతదేహంగా నిర్ధారించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి

ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేవిస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, ఇవ్వనున్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం, 26 జూన్ 2025 పేజీలు : 8


## సమస్యల సాధనకు పోరు



వార్త 8లో

# వివాహ వయస్సు వచ్చాకే వివాహాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## క్రీడలతో భవిష్యత్‌కు బాటలు

వార్త 8లో




## మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యలపై బి ఆర్ ఎస్ బడి బాట

వార్త 8లో

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రి లో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో మేడి శైలజకు 38000 రూపాయల చెక్కును తాజా మాజీ జెడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఎం డి జమాల్, ఏనుగు శ్రీనివాసరెడ్డి, వస్తుపుల పెద్ద బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే

# ఉద్యమం ఆగదు

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ




వార్త 2లో



## వలిగొండ హై స్కూల్‌లో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

వార్త 8లో

# ఇళ్ల స్థలాలు ఇవ్వకుంటే ఉద్యమం ఆగదు

## టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి :**

, కొల్లాపూర్ నియోజక వర్గంలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు పోరాటం ఆగదని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు తాటికొండ కృష్ణ అన్నారు. నియోజకవర్గంలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వలేదని అందుకే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రిలే దీక్షలను చేపట్టామని తెలిపారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి నియోజకవర్గంలోని జర్నలిస్టులు అందరికీ ఇందులో ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా పరిపూర్ణం రామచందర్, జలకం మద్దిలేటి, సీనియర్ జర్నలిస్టులు బచ్చల కూర. కురుమయ్య, సీపీ నాయుడు, కారంగి గోవిందు. రమణలు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ బుధవారం కొల్లాపూర్ పట్టణంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలను ఆ సంఘ నాయకులు ప్రారంభించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు నరేందర్ రెడ్డి, కాటం జంబులయ్య, కట్ట శ్రీనివాసులు సురేందర్ రావు, నరేంద్రలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఈరోజు జర్నలిస్టులు న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అడుగుతున్నారు. తెలంగాణ తెచ్చిన విలేకరులకు కచ్చితంగా ఇండ్లు స్థలాలు ఉండాలన్నారు. మాజీ ఎంపీపీ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విలేకరులకు సంబంధించి ఇండ్ల స్థలాల ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సొంతంగా ఐదు లక్షల దాకా ఖర్చు చేసి ఎంతో విలువైన స్థలాలను విలేకరులకు ఇచ్చేందుకు కలెక్టర్ మాట్లాడి ప్రొసీడింగ్లు కూడా తీసుకొని వచ్చారు. భవిష్యత్తులో జర్నలిస్టులు చేసే పోరాటానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుంది అన్నారు. బిజెపి టౌన్ అధ్యక్షుడు కాడం శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి పట్టణ శాఖ నుంచి జర్నలిస్టులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మా పార్టీ తరపునుంచి జర్నలిస్టులకు మద్దతు తెలియజేస్తున్నాం అన్నారు. ఈరోజు ప్రజాస్వామ్యంలో పత్రిక రంగం అన్నది నాలుగో స్తంభం ఏక్కడ ఏ విధమైనటువంటి సమాచారం తెలుసుకోవాలన్న అది కేవలం ప్రింటింగ్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా వాళ్ళతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ యొక్క సామాజిక సేవకు వాళ్లకి ఇప్పటివరకు కూడా ఎక్కడ కూడా తగిన గౌరవం లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అన్నారు. ఆశించకుండా వాళ్ళు చేస్తున్నటువంటి ఈ యొక్క సేవకు ప్రభుత్వం కనీసం ఇప్పటివరకు డిమాండ్లకు న్యాయం చేయాలని




చెప్పి సందర్భంగా ప్రభుత్వాన్ని మేము డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సామాజిక సేవలో ముందున్నటువంటి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలన్నారు. పెంట్లవెల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మా పార్టీ తరపున మద్దతు ఉంటాం ఎప్పుడు కూడా మా మండలం మా పెంట్లవెల్లి మండలం తరపునుంచి రిలే నిరాహార దీక్షలకు మద్దతు ఇస్తామన్నారు. రాజకీయ పార్టీలు. పెంట్లవెల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు. బిసీనియర్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కాట%శీ% జమలయ్య. కొల్లాపూర్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిరాజు కట్ట శ్రీనివాస్, బిజెపి టౌను మాజీ అధ్యక్షులు తమటం సాయి కృష్ణ గౌడ్. బిజెపి నాయకులు. బి సీనియర్ నాయకులు. మాజీ కోఆప్షన్ సభ్యులు మతీన్ లు టిడిపికి చెందిన ఉరి సుధాకర్ సత్యనారాయణ సుధాకర్ నాయుడు ఆర్యవైశ్య సంఘం సుదర్శన్ శెట్టి మాజీ వైస్ ఎంపీపీ హనుమంతు దండోరా సంఘం లీడర్లు ఒక పాక రాము మాట్లాడారు. వనపర్తి జిల్లా సంఘ నాయకులు రాము శ్రీనివాస్ గౌడ్ రమేష్ స్వామి రమేష్ గద్వాల్ జిల్లా జాతీయ సభ్యులు రంగమొని నియోజకవర్గ మండలాలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చొరవతో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సాంక్షన్ అయినందున, ఇట్టి చెక్కులను బుధవారం చేర్యాల పట్టణానికి చెందిన పలువురికి డిసిసి ప్రధాన కార్యదర్శి పూరుమ ఆగం రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. చెక్క యాదగిరికి 22,500, చెన్నిగారి బాలవ్వకు 42,500, అలకుంట్ల అనుష్ 20000, బచ్చు ఉమాదేవికి 32,000 వేల విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దాసరి కళావతి, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, నాయకులు మామిడాల నాగరాజు, నీలం సన్నీ, అంబాల రాము గౌడ్, తుమ్మలపల్లి శ్రీనివాస్, పోతుగంటి ప్రసాద్, పచ్చిమడ్ల వెంకటయ్య, ఎండీ జహీరుద్దీన్, తాటికొండ సదానందం, మల్లిగారి నర్సింలు, ఖాత శ్రీనివాస్, మిట్టపల్లి నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కలిసిన శ్రీరంగాపురం కాలనీవాసులు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగపురం కాలనీ వాసులు పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిపై కార్పొరేటర్ శ్రీకాంత్ సానుకూలంగా స్పందించడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, పీఏసీ చైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని, కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన యూజీడీ పనులను, సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తిచేస్తామని, మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు, శ్రీరంగాపురం కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు, మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటు లో ఉండడం జరుగుతుందని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీవాసులు కేశవరావు, సుబ్బారావు, రామకృష్ణ, ప్రసాద్, గంగరాజు, మూర్తిరాజు, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ వయస్సు వచ్చాకే వివాహాలు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సరైన వయస్సు వచ్చిన తర్వాత వివాహం చేసుకోవాలని లేకుంటే శారీరక, ఆరోగ్య, ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం దుబ్బతండా మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ బిసి సంక్షేమ గురుకుల పాఠశాలలో కలెక్టర్ త్రిపాఠి సమక్షంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత ఆధ్వర్యంలో బాలికలకు బాలికా సాధికారిత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి, విద్య ప్రాముఖ్యత గురించి, ఋతుక్రమ సమస్యలు, బాల్యవివాహాల నివారణ మొదలగు అంశాలపైన అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండే వరకు, అబ్బాయిలు 21 సంవత్సరాలు నిండే వరకు వివాహం చేసుకోకూడదని, ఆ విధంగా కాకుండా సరైన వయస్సు రాకముందు వివాహం చేసుకుంటే వివిధ రకాల సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, పిల్లలు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని అవగాహన కల్పించి, సమాజంలో సమస్యల గురించి వివరించి వాటిని ధైర్యంగా ఎదుర్కొనే విధంగా ఉండాలని



వివరించారు. బాలికలకు సేఫ్ టచ్ ఆన్ సేఫ్ టచ్ పైన అవగాహన కల్పించి, పిల్లలు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని, బాలికలు ఎదుర్కొనే ఋతుక్రమ సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వివరించారు. బాలికలు శ్రద్ధగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు పొంది, లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేయాలని అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆయుర్వేదిక్ డాక్టర్ హేమాంజలి మాట్లాడుతూ బాలికల వ్యక్తిగత పరిశుభ్రత గురించి, జంక్ ఫుడ్ తీసుకోవడం వలన కలిగే నష్టాలు, అదేవిధంగా సీజనల్ వ్యాధుల నివారణ పట్ల అవగాహన కల్పించారు. అనంతరం ఐసిపిఎస్ బాధ్యులు వెంకన్న మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాలపైన అవగాహన కల్పించి, హెల్ప్ లైన్ నంబర్స్ 1098 గురించి, పిల్లలపైన లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం (పోస్కోచట్టం) గురించి,మాదక ద్రవ్యాల నివారణపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలోజిల్లా మత్స్య శాఖ అధికారి చరిత ఎంఈఓ ఎల్.బాలునాయక్, ఎడ్యుకేషన్ ఆఫీసర్ సరస్వతి, డాక్టర్ రవికుమార్, ఆలగడప పిహెచ్సి డాక్టర్లు మొయిద్, రూపశ్రీ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వాణి, నజీమా బేగం మొహ్మద్ ,పద్మ, లీలాకుమారి, నాగమణి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, ఉపాధ్యాయులు డిసిపిఓ గణేష్, ఐసిపిఎస్ వెంకన్న , రమణిఆశ్రీత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కవిత, చిన రాయుడుబ్లాక్ కో ఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ సక్కు, భవాని, విద్యార్థినిలు మొదలగువారు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ డే సందర్భంగా వ్యాసరచన పోటీలు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మంగళవారం రోజుఎమర్జెన్సీ డే సందర్భంగా మాదాపూర్ గ్రీన్ ఫీల్డ్ గ్లోబల్ స్కూల్ లో విద్యార్థులకు ఎమర్జెన్సీ డే వ్యాస రచన పోటీలు 8,9,10 తరగతుల విద్యార్థులకు నిర్వహించి,గెలిచిన విద్యార్థులకు మాదాపూర్ బీజేపీ తరపున శివ యాదవ్, మరియు ఆనంద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు గా హాజరైన మాదాపూర్ డివిజన్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి చేతులు మీదుగా విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. అనంతరం రాధకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా నిరసనలు చెలరేగి భారత దేశ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన మరియు దేశ ప్రజల గొంతునొక్కెవిధంగా, రాజ్యాంగాన్ని అవమానిస్తూ, హక్కులను కాలరాస్తూ తన నియంత పూరిత అధికార ధోరణి తో దేశ చరిత్ర లో జూన్25, 1975 న ఎమర్జెన్సీ పేరుతో ఒక చీకటి అధ్యాయానికి శ్రీకారం చుట్టింది అప్పటి కాంగ్రెస్ ప్రధాని ఇందిరా గాంధీ అని చెప్తూ, ఆ అసమర్థ స్వార్థ పూరిత నిర్ణయం మన దేశ చరిత్రలో ఒక చీకటి రోజని,ఆ సమయంలో ఎంతో మంది ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా నిరసనలు ఉద్యమాలు చేపట్టారని వారందరిని కూడా అక్రమ అరెస్టులు ద్వారా ఇబ్బందులకు గురించేసి మరి కొంతమంది ప్రాణాలను కూడా బలి తీసుకుని,తన పదవి ని కాపాడుకోటానికి అలివి గాని దారుణలకు



ఒడిగాట్టిందని తెలియచేసారు,దేశ చరిత్రలో ఇంతటి విషాదాన్ని ప్రజల జీవితాల్లో అంధకారాన్ని మిగిల్చిన జూన్ 25 ని మనం అందరం భాద్యత గల భారత పౌరులు గా రాజ్యాంగ అవమానాన్ని నిరసిస్తూ, "సంవిధాన్ హత్యా దివస్"గా గుర్తు పెట్టుకోవాలని భవిష్యత్ తరాలకు కాంగ్రెస్ పాలకుల అసమర్థత తెలియచేయాలని తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమం పవన్ గరికపాటి, సెక్రటరీ శ్రీగిరి సత్యనారాయణ, బాలు నాయక్, నరేష్ రెడ్డి,శీను నాయక్, రాము, నవీన్,లింగస్వామి, వంశీ రాజవర్ధన్ రెడ్డి మరియు డివిజన్ నాయకులు పాల్గొన్నారుఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు, విద్యాలయ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రేమకు అడ్డు అనుకొని తల్లిని హత్య చేసిన కూతురు

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

బాలానగర్ జోన్ పరిధిలోని షాపూర్‌నగర్‌లో జరిగిన దారుణ హత్య కేసులో జీడిమెట్ల పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై డీసీపీ సురేష్ కుమార్ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందంలో కళాకారిణిగా పని చేస్తున్న ఎన్ఎల్బీ నగర్‌కి చెందిన అంజలి (వయస్సు 39)ని ఆమె కూతురు, ప్రియుడు శివ (19), అతని సోదరుడు యశ్వంత్ (18) కలిసి ఘాతుకంగా హత్య చేశారు. సోమవారం రాత్రి 11:30కి డయల్ 100కు వచ్చిన కాల్‌ను ఆధారంగా చేసుకొని జీడిమెట్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతురాలి అక్క శోభ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పోలీసుల విచారణలో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.

## పరిచయం నుండి హత్య వరకు

అంజలి మైనర్ కూతురు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా శివతో పరిచయమై ప్రేమలో పడింది. కానీ తల్లి అంజలి వ్యతిరేకించడంతో, ప్రేమకు అడ్డుగా మారిందన్న ఆలోచనతో తల్లిని తొలగించాలన్న నిర్ణయానికి వచ్చారు. శివ మొదట మనస్సు మార్చుకున్నా, ఆమె బెదిరింపులకి లోనై హత్యకు ఒప్పుకున్నాడు.

## హత్యా ప్రణాళిక

శివ, అతని తమ్ముడు కలిసి బైక్‌పై ఎన్ఎల్బీ నగర్‌కి వచ్చి, అంజలిని




చంపే కుట్రను అమలు చేశారు. బాలిక తన చెల్లిని బయటకు పంపించి, శివని లోపలికి పిలిచింది. శివ, అతని తమ్ముడు కలిసి చున్నీతో అంజలిని శ్వాస ఆపి చంపారు. చిన్న కూతురు వచ్చేసరికి ఆమెను కూడా మాయ చేసి బయటకు పంపించారు. అంతే కాకుండ చనిపోలేదని తెలిసి మళ్ళీ వెనుతిరిగి వచ్చి మరి అంజలిని హత్య చేశాడు.

## పోలీసుల తక్షణ చర్య

వార్త తెలుసుకున్న పోలీసులు వెంటనే స్పందించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నల్గొండ ప్రాంతానికి పంపారు. తెల్లవారుజామునే నిందితులిద్దరినీ అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కి తరలించామని డీసీపీ సురేష్ కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

జగన్నాథ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్త తండాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు మరియు ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉంటే గుర్తింపు కొరకు జనజాతీ గౌరవ్ రెళో గ్రామ సభ నిర్వహించనైనది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ మాట్లాడుతూ ప్రజలందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మీకు ఉన్న సమస్యలను మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల కొరకు అర్హత ఉంటే అట్టి పథకాల కొరకు ఈ గ్రామ




సభలో సంబంధిత శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి భూభారతి కుల ధ్రువీకరణ పత్రాలు నివాస ధ్రువీకరణ పత్రాలు మరియు రేషన్ కార్డులకు సంబంధించిన దరఖాస్తులు ఏమైనా ఉంటే సంప్రదించాలని అట్టి వారికి వెంటనే అర్హత ఉంటే అందజేయడం జరుగుతుంది తెలిపారు.

# జై గణేష్ భక్తి సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గొర్రె గోపి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన గోపి గొర్రె ను జై గణేష్ భక్తి సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ స్టేట్ పబ్లిసిటీ సెక్రటరీ అండ్ ఖమ్మం ఇంచార్జ్ మైలవరపు మణికంఠ గౌరవ అధ్యక్షులు ఎమ్మెల్సీ దయానంద గుప్తా వైస్ చైర్మన్ నవీన్ ముదిరాజ్ నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు.జై గణేష్ భక్తి సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా గోపి. గొర్రె నియమించినందుకు జై జిబిఎస్టి వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ వ్యవస్థాపకులు జైన్ కుమార్ కు జాతీయ ప్రధాన కార్యదర్శి సి జగదీష్ కు రాష్ట్ర వైస్ చైర్మన్ తల్లారి నవీన్ ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భువనేశ్వరి దేవి మహేష్ చారి కు లయన్ విజయ రంగారావు కు తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎల్ రవికాంత్ కు రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రావణ్ కుమార్ కు వ్యవస్థాపక అధ్యక్షులు చైర్మన్ లకు రాష్ట్ర టీంకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా గోపి గొర్రె మాట్లాడుతూ తెలంగాణ జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకుడిని పూజించండి పర్యావరణ కాపాడాలని కోరారు.

# విశ్వకర్మ యువ యాత్ర విజయవంతం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో విశ్వకర్మ యువయాత్ర పేరుతో హైదరాబాద్ ట్యాంక్ బండ్ ,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహం దగ్గర నుండి శ్రీశైలం ఆలయం వరకు జరిగిన ర్యాలీ విజయవంతంగా జరిగిందనీ విశ్వకర్మ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ రాష్ట్ర మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, హైదరాబాద్ క్రైమ్ బ్రాంచ్ ఏసిపి కే ఎమ్ కిరణ్ కుమార్, అఖిలభారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాధం, శంకరాచారి, కార్పొరేటర్ రవి చారి, గణేష్ చారి, సొంకోజు కృష్ణ చారి, ముతోజు మధుచారి ఇతర విశ్వకర్మ సంఘాల నాయకులు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ



విశ్వకర్మ యువ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతంగా జరిగిందని, హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఉన్న ప్రముఖ విశ్వకర్మ ఆలయాలను దర్శించుకుంటూ మరియు విశ్వకర్మ బంధువులను కలుస్తూ ర్యాలీ సాగిందని, విశ్వకర్మ ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వారికి రాజకీయ ప్రాతినిధ్యం అవకాశాలు కల్పించాలని అన్నారు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ యువజన విభాగం అధ్యక్షులు కూరెళ్ళ శివరాం, ప్రధాన కార్యదర్శి సొల్లేటి ప్రభాకర్ చారి మరియు కార్య నిర్వహణ సభ్యులు వడ్ల కమలాకర్ చారి, ఆమంచ శివ ఆచారి, మునిగంటి త్రినాథ్ చారి, వంగోజు తేజా ఆచార్య, పోలోజు కార్తిక్ చారి, ఎంకోజు నరేష్ చారి, మారోజు నవీన్ చారి, ఆసం సాయికుమార్, లోకేష్ చారి లకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో, నవీన్ చారి, హరి చారి, నరేష్ చారి, కార్తీక్ చారి, ప్రభాకర్ చారి, తేజ చారి, సదానందం చారి సోదరీమణులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద


**వరంగల్, అక్షిత బ్యూరో:**

మత్తు పదార్థాల నివారణే లక్ష్యంగా అధికారులు సమష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ తో కలిసి జిల్లాస్థాయి నార్కోటిక్ సమన్వయ సమావేశం నిర్వహించి, మాదక ద్రవ్యాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, నషా ముక్త్ భారత్ లో భాగంగా చేపడుతున్న చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మత్తు పదార్థాలు వినియోగిస్తే వాటి వల్ల జీవితం ఏ విధంగా నాశనం అవుతుందనే వీడియోలను పాఠశాల, కళాశాల విద్యార్థులకు చూపించి అవగాహన కల్పించాలని, ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలలో తప్పనిసరిగా తనిఖీ చేస్తూ ఉండాలని అధికారులను సూచించారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా యువతలో చైతన్యం కల్పించాలని అన్నారు. జిల్లాలోని రైల్వే ,బస్సు స్టాండ్స్ ప్రాంతాల్లో తరచూ పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారణపై కలెక్టర్ సత్య శారద సమీక్షిస్తూ, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నిబంధనల అమలు, రహదారి భద్రత చర్యలు, డ్రైవర్లకు అవగాహన కల్పించడం, అత్యవసర వైద్య సదుపాయాల ఏర్పాటు వంటి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నగరంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫ్యూట్పాత్ లపై ఆక్రమణలను తొలగించాలని, పదునైన మలుపులో ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డులు, పోల్స్ ఏర్పాటు చేయాలని, భద్రకాళి జంక్షన్ నుండి ప్రధాన రహదారి నుండి వరంగల్ చౌరస్తా జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ జరిగిందని, విద్యుత్ స్తంభాలు వెంటనే మార్చాలని జిడబ్ల్యు ఎంసీ, ఎన్ పిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే గుర్తించిన 33 ప్రాంతాల (బ్లాక్ స్పాట్లు) సరిచేయడానికి మరమ్మతు పనులు చేపట్టాలని ఆర్ అండ్ బి ఈఈను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధునాతన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. వాహనాలకు, రహదారులకు క్రమం తప్పకుండా భద్రతా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు రోడ్ల పైన చిన్న చిన్న గుంతలను పూడ్చి , హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేయాలని , హైవేలో స్పీడ్ కంట్రోల్ సీసీ




కెమరాలను ఏర్పాటు చేయాలని, హైవేలో రోడ్లకు ఇరువైపుల బ్లాక్ స్పాట్స్ ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల్లో జిల్లాలో మరణించిన 24 మంది కుటుంబాలకు భీమా అందేలా వేగవంతంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. డీసీపీ ఈస్ట్ జోన్ అధికారి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అనునిత్యం మత్తు పదార్థాలు రవాణాపై పెట్రోలింగ్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ లో భాగంగా మాదకద్రవ్యాల నివారణకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన పోస్టర్లు,కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి ట్రాఫిక్ ప్రభాకర్, జెడ్పి సీఈఓ రామి రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, డీఈఓ జ్ఞానేశ్వర్, జిడబ్ల్యు ఓ రాజమణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డిఓ లు సత్యపాల్ రెడ్డి,ఉమారాణి, ఏసీపీ లు సంబంధిత శాఖల అధికారులు, ఇన్సూరెన్స్ కంపెని ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకను తరలిస్తున్న వాహనాలు పట్టివేత




**డిండి, అక్షిత ప్రతినిధి :**

ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా మంగళవారం తెల్లవారుజామున రెండు ఇసుక ట్రాక్టర్లు డిండి మండలం గోనాకొల్ గ్రామ సరిహద్దు ప్రాంతంలో టీఎస్ 33 డి 9617, టీఎస్ జీరో సిక్స్ ఈ ఈ 4388, నెంబర్ గల ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తుంటే ఆ వాహనాలను పట్టుకుని విచారించగా అనుమతులు లేకపోవడంతో వాహనాలను వాహనాల డ్రైవర్లు కాట్రావతు లాలు, రామావత్ అశోక్, పై కేసు నమోదు చేశామని ఎస్ఐ రాజు తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

### ప్రజాపాలనలో ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందాలి

### సిపిఐ డిండి మండల మహాసభను జయప్రదం చేయండి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి

**డిండి, అక్షిత ప్రతినిధి :**

అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఎల్ 1,ఎల్ 2, ఎల్ 3,ఎల్ 4, వంటి నిబంధనలు చూడకుండా అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. బుధవారం డిండి మండల సిపిఐ కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిధిగా నర్సింహా రెడ్డి హాజరై మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం దిశగా ప్రభుత్వ పథకాలు ప్రజా పాలనలో ప్రజలందరికీ చేరువవ్వాలని, అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలను పొందేలా ప్రభుత్వం, అధికారులు ఆచరణలో అమలు చేయాలని అన్నారు.వీలైనంత త్వరగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)డిండి మండలం15వ, మహాసభలు జూన్ 29న, డిండి మండల కేంద్రంలోని ఎలకుర్తి జైపాల్ గార్డెన్ లో జరగనున్న మహాసభ కు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని నర్సింహా రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి.మైనొద్దీన్,సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్,తిప్పర్తి విజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హనుమండ్ల కేశవులు,ఎలిమినేటి హుస్సేన్, సోమిడి శ్రీనయ్య,నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఘనంగా ఏ.ఐ.ఎస్.బి 75 వ వార్షికోత్సవం

**వరంగల్, అక్షిత బ్యూరో :**

ఏ.ఐ.ఎస్.బి 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ వేణు రావు కాలనీ లోని ఏకశిల జూనియర్ కళాశాల వద్ద ఏ.ఐ.ఎస్.బి జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర కన్వీనర్ హకీమ్ నవీద్ పాల్గొని జండా ఆవిష్కరించి ప్రసంగిస్తూ ఏ.ఐ.ఎస్.బి 1951 జూన్ 25 న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లో ఏర్పడి సోషలిజం ,శాంతి, అభ్యుదయం అనే నినాదాలతో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాల సాధన కోసం గత 74 వ ఏళ్ల నుండి విద్యారంగ సమస్యల పరిష్కారానికి దేశ వ్యాప్తంగా అలుపెరుగని పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య వ్యతిరేక విధానాలపై భవిష్యత్తు పోరాటాలకు మరింత బలంగా నిర్వహించడానికి విద్యార్థులు ఏ.ఐ.ఎస్.బి లో చేరాలని అయినా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ రోహిత్, జిల్లా నాయకులు పెంద్యాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ పర్యావరణానికి పెను ప్రమాదం

**మునుగోడు,అక్షిత ప్రతినిధి:**

ప్లాస్టిక్ పర్యావరణ ,ప్రపంచానికి పెను ప్రమాదం మానవాళి తప్పిదలే పర్యావరణానికి హానికరం ఉందని మునుగోడు తహసిల్దార్ నేలపట్ల నరేష్ అన్నారు మునుగోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన పర్యావరణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ అరికట్టిందే పర్యావరణాన్ని కాపాడలేమని ప్రతి ఒక్కరు గుర్తించి ప్లాస్టిక్ ను అరికట్టాలని ఆయన విద్యార్థులకు సూచన చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలో విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణాన్నికాపాడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు విద్యార్థులు యువకులు ప్రజలు పర్యావరణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు సకల చరాచరా జీవులకు జీవం పోసిన పర్యావరణం మానవ తప్పిదలు స్వార్థ ప్రయోజనాల కోసం వాడకడం ప్రజల జీవరాశుల మొనగాడు కోసం ప్రకృతిని కాపాడాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య,కుడుతాల రత్నయ్య,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 7న జరిగే ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి.

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

బుధవారం హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇంచార్జ్,చింత వినయ్ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, ఏపూరి రాజు మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల ఇంచార్జ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లాలోని ఉన్నటువంటి ప్రతి గ్రామం లో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవడంతో పాటు, గద్దెలు లేని చోట గద్దెలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జులై 7న జరిగే 31 ఎమ్మార్పీఎస్ ఆవిరిభావ దినోత్సవ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు కలుపుకొని,పెద్ద ఎత్తున మాదిగ వాడల్లో జరుపుకోవాలని పద్మశ్రీ కృష్ణ మాదిగ అన్న తీసుకునే నిర్ణయానికి మనమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో సభా అధ్యక్షత ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి పాలకీడు మండల ఇన్చార్జి,ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి,మొలుగురి రాజు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు, టౌన్ అధ్యక్షుడు ఇంజమూరి పున్నయ్య మాదిగ, గ్రామ అధ్యక్షులు మిడతపల్లి శ్రీను , మాతంగి సతీష్, పల్లె విజయ్ కుమార్, ఆర్య శ్రీకాంత్, నాగేష్, సైదులు, గోవర్ధన్, వెంకటేష్, శ్రీనివాస్, అంజి, శ్రీను, నాగరాజు, సుధాకర్, సూర్య, సోమేష్, ఉదయ్, గౌతం, మధు, సిద్దు పాల్గొన్నారు.

# వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి

వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని వర్ధన్నపేట , రాయపర్తి , కొడకండ్ల , పాలకుర్తి,జఫర్ ఘడ్ పోలీస్ స్టేషన్లతో పాటు వర్ధన్నపేట ఎసిపి కార్యాలయమును సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.





# విద్యుత్ ప్రమాదంలో మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల





ఆలేరు, అక్షిత ప్రతినిధి :

ఆత్మకూరు ఎం. మండలంలోని తుక్కాపురం మదిరే పోసాణికుంట కు చెందిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ సుధాకర్ రెడ్డి ఇటీవల ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా విషయం తెలుసుకొని స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మృతుడు సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ జెడ్పిటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల నాయకులు నాగం లక్ష్మా రెడ్డి, తండ శ్రీశైలం గౌడ్, పాశం అనంత రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

-రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తుంది

-కాంగ్రెస్ పార్టీ పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు

ఖమ్మం /అక్షిత బ్యూరో :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ప్రభుత్వం రైతు సంక్షేమానికే పెద్ద పీట వేసిందని కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు అన్నారు. వానకాలం సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమచేసిందని ఆయన తెలిపారు.రైతు భరోసా పంపిణీ పై రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు చేపట్టిందని ఆయన చెప్పారు. రైతులకు ఒకే దఫా 2 లక్షల రూపాయల రుణమాఫీ వరి ధాన్యం సన్నాలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ రైతు భీమా వంటి రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.రైతులు కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని నాగరాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు రైతుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.



# డ్రగ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం



## కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై అవగాహన, అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా... కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ



సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,ఎస్సీ,ఎస్టీ %డ% మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అడ్లూరి, ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, హైదరాబాద్ సిపి సివి ఆనంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాలు వద్దు - జీవితం ముద్దు అనే నినాదంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోస్టర్ లను ఆవిష్కరించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థి విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైర్ ను రసులాబాద్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగామ శ్రీకాంత్ గౌడ్ డొనేట్(దాత )చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చింతల పరుశరాములు, మంజ శ్రీనివాస్, అన్నెబోయిన నరసింహులు, మానుపాడు మహిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది. వాటర్ ప్యూరిఫైయర్ ను డొనేట్(దాత) చేసినటువంటి జనగాం శ్రీకాంత్ గౌడ్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు అంకిత భావంతో కృషి చేయాలి

## -పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణే ధ్యేయంగా పిఆర్టియు వైరా మండల శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి పిఆర్టియు వైరా మండల శాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైవి అన్ని పాఠశాలలో జరిగిన సభలను ఉద్దేశించి మాట్లాడుతూ వైరా మండలంలో పాఠశాలలోని సమస్యల సేకరణ పాఠశాలల మౌలిక స్థితిగతులను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వానికి పరిష్కారం జరిగే దిశగా ప్రాతినిధ్యం చేయటం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రస్తుత నిధులతో పాటుగా మరికొన్ని నిధులు విడుదల చేసి ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్లులను మరియు ఉపాధ్యాయుల సొంత ధనం జిపిఎఫ్ బకాయిలను కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు గరికపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి జిల్లా కార్యదర్శులు యన్ జాన్ కారుమంచి దయాకర్ రావు సీనియర్ బాధ్యులు సుజాత చంద్రశేఖర్ రెడ్డి అన్నాబత్తుల రమేష్, వాలి సురేష్ రవికుమార్ ప్రభాకర్ పుల్లారావు రాఘవరావు రాగి సురేష్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక

**ఆలేరు,అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ (ఎం) మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు చెంగోజు రామాచారి డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు ప్రతికంఠం శాంతన్ రాజు, ఆలేరు నియోజకవర్గ టిఆర్ఎస్వి నాతి మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు యాస మహేందర్ రెడ్డి, గట్టు విశాల్, పంజాల రాజ గౌడ్, లోడి ప్రదీప్ గౌడ్,



గ్రామశాఖ అధ్యక్షుడు. పన్నాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పల్లెర్ల సత్యనారాయణ, నాయకులు కొలను అంజిరెడ్డి, వల్లల రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, మందుల పరశురాములు, బొల్లెపల్లి శ్రీహరి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, భూత రాజు, చంద్రయ్య, కొలను కృష్ణారెడ్డి, వాకిటి నర్సిరెడ్డి, మందుల బిక్షపతి, మందుల కిష్టయ్య, మందుల కృష్ణంరాజు, మందుల రాజు, మందుల అనిల్, మందుల గణేష్, కొలను మల్లారెడ్డి, పన్నాల సిద్ధరంజన్ రెడ్డి, బల్లెపు బన్నీ, దాసరి సాయికుమార్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కౌలు రైతులకు, ఉపాధి హామీ కూలీలకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్**

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**



ప్రజా పాలన పేరుతో కౌలు రైతులను, భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలను ఆదుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం సంబరాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో వరంగల్ డిక్లరేషన్ లో ప్రకటించిన ఇందిరమ్మ రైతు భరోసా పేరిట కౌలు రైతులకు 15 వేలు , భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు 12 వేలు ఏడాదికి రైతు భరోసా ఇస్తాం అని ప్రకటించి ఇప్పుడు చేతులు దులుపుకున్నారు అని తెలిపారు. అదే విధంగా గత పంటకు గానూ రైతులకు బోనస్ ఇస్తాం అని చెప్పి రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వం అని, రైతులను అన్ని విధాలా నష్టం చేస్తుందని ఆయన తెలిపారు. రైతు కూలీలు,భూమి లేని రైతులకు రైతు బీమా పథకం వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు.

# మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆటోమొబైల్ దొంగతనాల ముఠా అరెస్ట్...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించి, ఆస్తి నేరాలకు పాల్పడే అలవాటు పడిన నేరస్థుల ఆటోమొబైల్ దొంగతనాల ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి 13 బైకులు, 206 సెంట్రింగ్ బాక్స్ లను రికవరీ చేసారు. 10.06.2025 రాత్రి 12:00 గంటల ప్రాంతంలో, పిటిషనర్ తన రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను మియాపూర్‌లోని హనుమాన్ ఆలయం సమీపంలోని హౌస్ నెంబర్ 3-38, ఆర్టీసీ కాలనీలో అద్దెకు తీసుకుంటున్న ఇంటి ముందు పార్క్ చేశాడు. అయితే, పిటిషనర్ ఉదయం 00:30 గంట ల ప్రాంతంలో మళ్ళీ తనిఖీ చేసినప్పుడు, బైక్ పార్క్ చేసిన ప్రదేశం నుండి కనిపించలేదు. ఎవరో గుర్తు తెలియని దొంగలు తన బైక్‌ను దొంగిలించి ఉండవచ్చని పిటిషనర్ అనుమానిస్తున్నారు.కెపిహెచ్బి పిఎస్ యొక్క క్రైమ్ నంబర్ : 629/2022 యు/ఎస్ 379 ఐ.పి. సి కింద అరెస్టు చేయబడిన నిందితుడు ఎ %శ్రీ% హైదరాబాద్, సైబరాబాద్ అధికార పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడే అలవాటు పడ్డాడు. నిందితుడు ఎ 2 ను గతంలో క్రైమ్ నంబర్: 20/2024 యు/ఎస్ఎన్ డి పి ఎస్ చట్టం కింద మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరిచారు. వారు కొన్ని నెలలు రిమాండ్‌లో ఉన్నారు మరియు జైలు నుండి విడుదలయ్యారు. ఎ 1 నుండి ఎ 3 వరకు నిందితులు ప్రస్తుత కెసుల్లో దొంగతనం చేశారు. నిందితులు చెడు అలవాట్లకు అలవాటు పడటంతో, వారు ఒక ముఠాగా ఏర్పడి బైక్ దొంగతన నేరాలకు పాల్పడే తప్పుడు మార్గాన్ని ఎంచుకున్నారు. నిందితుడు ఎ 2 కుంభ వెంకటేశ్వర్లు అలియాస్ స్టువర్ట్ ప్రాథమికంగా బాల్యం నుండి బైక్ మెకానిక్ మరియు అతను సైబరాబాద్ , హైదరాబాద్‌లలో బైక్‌లను దొంగిలించడంలో ఆ విధానాన్ని ఉపయోగించాడు మరియు బైక్ దొంగతన నేరాలకు పాల్పడే ముందు వారు మద్యం మరియు





గంజాయి సేవించి 13 బైకులు 206 సెంట్రింగ్ బాక్సులు దొంగతనం చేశారు,సైబరాబాద్‌లోని మాదాపూర్ జోన్‌కు చెందిన డాక్టర్ వినీత్, ఐపీఎస్, డీసీపీ, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మరియు ఏసీపీ చిహెచ్ వై శ్రీనినాస్ కుమార్ ప్రెస్ మీట్ నిర్వహించే ఈ కేసు వివరాలు వెల్లడించారు,మియాపూర్ పర్యవేక్షణలో మియాపూర్ పోలీస్ స్టేషన్ క్రైమ్ మరియు సిబ్బంది కృషితోఈ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**- మత్తు పదార్థాల నిర్మూలన లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి**

**- ఎస్సై రఘుపతి**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

ప్రతి సంవత్సరం 26 వ తేదీన జరుపుకునే అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం రాయపోల్ మండలం లోని రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులకు, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా తదనంతర పరిణామాల గురించి రాయపోల్ ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ ఎస్సై రఘుపతి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత డ్రగ్స్ పట్ల ఆకర్షితులవుతూ శారీరకంగా, అనారోగ్యానికి గురవుతున్నారు. కొంతమంది మానసికంగా మార్పులు జరిగి విచక్షణ కోల్పోయి దొంగతనం,మర్డర్, హత్యాచారం, ఇతరులపై దాడికి దిగటం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ జైలు పాలు అవుతున్నారు. అటువంటి వ్యక్తులు కుటుంబానికి సమాజానికి అత్యంత ప్రమాదకరం అని అన్నారు. విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యవసరం అని తెలిపారు.అంతేకాకుండా కల్తీ కళ్ళు గంజాయి వంటి వాడకం సమాజంలో విరివిగా ఉన్న నేపథ్యంలో పిల్లలు తమ చుట్టుపక్కల ఉన్న బంధువులు, స్నేహితులు కుటుంబ సభ్యులలో ఎవరికైనా చెడు అలవాట్లు ఉంటే వాటి వలన ఎదుర్కొని పరిణామాలను వివరిస్తూ వారిని వ్యసనాల నుండి దూరం చేసే విధంగా



అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా గంజాయి మర ఇతర మాదకద్రవ్యాలైన సేవించేవారు ఉంటే వారి సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు ఫోన్ చేసి తెలిపాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని వివరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో రాయపోల్ ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకి మెరుగైన విద్యా భోదించాలి

**రెవిన్యూ సదస్సుల్లో వచ్చిన ఆర్జిలను క్షుణ్ణంగా పరిశీలించాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థులకి మెరుగైన విద్య భోదించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, తహసీల్దార్, ఆర్డివో కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా జడ్పీ హెచ్ ఎస్ లోని పదవ తరగతి గది లో జరుగుతున్నా గణితం క్లాస్ ని, 9 వ తరగతి లో జరుగుతున్న బేస్ లైన్ టెస్ట్ లను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. 60 రోజుల కార్యాచరణ ప్రతి పాఠశాలలో అమలు చేసి ఆగస్టు 15 నాటికి జిల్లాలో తెలుగు చదవటం, రాయటం రాని వారు ఉండవద్దు అని తెలిపారు. బుక్ డిపో, కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించారు. కంప్యూటర్ లకి టేబుల్స్ లేవని ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా వెంటనే ఏర్పాటు చేస్తామని తెలిపారు. తదుపరి వంట చేస్తున్న సిబ్బందిని ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగగా వంట గది కావాలని తెలపగా వెంటనే ప్రతి పాదనలు పంపాలని సూచించారు.చర్చి కాంపౌండ్ లో గల అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి స్టాక్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ వివరాలు పరిశీలించారు. పాలు, గుడ్లు నాణ్యత పరిశీలించి ప్రతి రోజు పిల్లలకి నాణ్యమైన పోషకాహారం సమయం ప్రకారం అందించాలని సూచించారు.పిల్లలను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి తహసీల్దార్ కార్యాల యం, ఆర్డివో కార్యాలయాలను సందర్శించి సిబ్బంది తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులలో స్వీకరించిన ఆర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులు పరిశీలించి భూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్డిఓవేణ ంమాధవరావు, తహసీల్దార్ కృష్ణయ్య,జడ్పీ హెచ్ ఎస్ హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయులు సునీత, విస్వజ్ఞ చారి, అధికారులు, అంగన్వాడీ టీచర్ పద్మ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# సమస్యల సాధనకు పోరు

**మిర్యాలగూడ జూన్ 26 అక్షిత ప్రతినిధి :**

దేశవ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు తమ డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారానికి, 4 లేబర్ కోడ్ల రద్దు కోరుతూ ఈ నెల జరిగే సార్వత్రిక సమ్మెలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొంటున్నదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, స్వరాజ్యం జిల్లా కమిటీ సభ్యురాలు రషిద, గాయం ప్రమీల, ఇంద్రపల్లి సైదమ్మ, డివిజన్ కార్యదర్శి తుడి అరుణ, ప్రమీల, రాధాబాయి, లక్ష్మిలు బుధవారం మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమతకు సమ్మె నోటీసు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకురావాలని, టీచర్లు, హెల్పర్లను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం టీచర్లకు రూ.32,000, హెల్పర్లకు రూ.26,000లు ఇవ్వాలని, 45, 46వ ఐఎల్సి ప్రకారం ఇఎస్ఐ, ఇపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలి, నూతన జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని, ఐసిడిఎస్ ను రద్దు చేసే ఆలోచన రద్దు చేయాలని, ప్రైవేటీకరణ ఆలోచన విరమించాలని, ఐసిడిఎస్ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను కొనసాగించాలని సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు.

# క్రీడలతో భవిష్యత్‌కు బాటలు

## అదనపు ఎస్పీ రమేష్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

జిల్లా స్థాయి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడలలో గెలుపొంది భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలనిఅదనపు ఎస్పీ రమేష్ పిలుపునిచ్చారు.2025- 26 సంవత్సరానికి గాను తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతిలో ప్రవేశానికై మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలలో నిర్వహిస్తున్న విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24, 25 న రెండు రోజులపాటు నల్గొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ స్టేడియంలో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా క్రీడల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ ఎంపిక కార్యక్రమంలో భాగంగా ఈనెల 24 న బాలికలకు, 25 న బాలురకు ఎంపికలు నిర్వహించారు బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి అదనపు ఎస్పీ రమేష్ హాజరై మాట్లాడుతూ జిల్లా విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు ఎంపికై మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ఈ పోటీలలో సుమారు 20 మంది బాలికలు ,మండల స్థాయి నుంచి ఎంపికైన 45 మంది విద్యార్థులు హాజరయ్యారు .ఈ కార్యక్రమానికి సాట్స్ అబ్జర్వర్ గా రామకృష్ణ వ్యవహరించగా, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి మహ్మద్ అక్బర్ అలీ, విద్య, తదితర శాఖల సిబ్బంది హాజరయ్యారు.

# మదీనాగూడ ప్రభుత్వ పాఠశాల సమస్యల పై బి ఆర్ ఎస్ బడి బాట

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని మదీనాగూడ ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యల పై బి ఆర్ ఎస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యశ్వంత్ కుమార్, రంగారెడ్డి జిల్లా కో బి ఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్ ఎ దుర్గా ప్రసాద్, జె కిరణ్, వై. రాజు శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ వి ఇంచార్జీ వై రాజు స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు హఫీజ్ పేట్ డివిజన్ బి ఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వాలా హరీష్ రావు, బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి బి.సి సెల్ అధ్యక్షులు ముద్దంగుల మల్లేష్ ల ఆధ్వర్యంలో బడి బాట కార్యక్రమం ను నిర్వహించారు పాఠశాల లలో ఉన్నటువంటి సమస్యలను, విద్యార్థుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ వై. శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలోకి వరద నీరు రాకుండా ప్రధాన గేట్ వద్ద డ్రైనేజ్ మ్యాన్ హెూల్ ఏర్పాటు చేయాలని వారికి ముఖ్యంగా వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లకు తెలియజేశారు. మెయిన్ గేట్ నుండి లోపలి వరకు ఒక ర్యాంపు ను తన స్వంత ఖర్చులతో నిర్మిస్తానని వాలా హరీష్ రావు స్కూల్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ కు హామీ ఇచ్చారు. స్కూల్ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని బి ఆర్ ఎస్ వి విభాగం తో పాటు వాలా హరీష్ రావు, ముద్దంగుల మల్లేష్ లు ఈ సందర్భంగా తెలిపారు.


# అరుదైన శస్త్ర చికిత్స...

## 6 కిలోల కణితి తొలగింపు

### నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

### 60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి 6 కిలోల కణితి తొలగింపు

### శస్త్ర చికిత్సను విజయవంతం చేసిన డాక్టర్ల బృందాన్ని అభినందించిన ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఇటీవలే నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్ల బృందం బుధవారం మరో అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు.నల్గొండ జిల్లా పర్వేదుల గ్రామానికి చెందిన 60 సంవత్సరాల మహిళ గత రెండు సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి వైద్యం నిమిత్తం వచ్చింది. ఆస్పత్రిలోని వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆమె కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. మహిళ కుటుంబ సభ్యుల సమ్మతితో బుధవారం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆ మహిళకు ఆపరేషన్ చేసి సుమారు 6 కిలోల బరువున్న 30ఐ30 సెంటీమీటర్లు కలిగిన కణితిని తొలగించారు. ఈ అరుదైన శాస్త్ర చికిత్సలో సర్జన్ల బృందం డాక్టర్ శ్రీకాంత్ వర్మ, డాక్టర్ నిఖిత ,డాక్టర్ వంశీ, డాక్టర్ దివ్య, అనస్తీషియా బృందం డాక్టర్ బద్రి నారాయణ ,డాక్టర్ నవీన్, డాక్టర్ సుధా, డాక్టర్ గిరి, డాక్టర్ శ్వేతలు సుమారు నాలుగైదు గంటల పాటు శ్రమించి ఈ కణితిని తొలగించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యంత అధునాతన వైద్య పరికరాలు, వైద్య సదుపాయాలు, డాక్టర్లు ఉన్నందున ఇలాంటి ఆపరేషన్లు నిర్వహించగలుగుతున్నామని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి తెలిపారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా చేసిన డాక్టర్ల బృందాన్ని ఆమె అభినందించారు.

# వలిగొండ హై స్కూల్‌లో మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు

## - ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ టీమ్

**యాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలనుసారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మండల లీగల్ సర్వీస్ రామన్నపేట ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కం మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ సమక్షంలో లీగల్ సర్వీస్ టీం సభ్యులు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యుగంధర్ గౌడ్ మరియు ఎక్సైజ్ శాఖ మోత్కూర్ ఎస్సై క్రాంతి వారి సిబ్బందితో హాజరయ్యారు. ఈ కార్యక్రమం నందు హాజరైన అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని, సమాజంలో మార్పు రావడానికి విద్యార్థులు పునాది అని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంలో విద్యార్థులు అలవాటు పడి వారి జీవితాలను అయోమయంలో పడేసుకుని కుటుంబాలను రోడ్డు పాలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదిగి తరతరాలు చెప్పుకునే విధంగా అభివృద్ధి చెందాలని కొనియాడారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలనుసారం నందు ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్ మరియు ఎంపవర్మెంట్ కమిటీ ను అక్క అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఇన్చార్జి టీచర్ స్వామి రాజు, ఉపాధ్యాయ బృందం, లీగల్ సర్వీస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, పోలీస్ శాఖ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

